నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
మంగళవారం | డిసెంబర్ 03, 2024 | www.navatelangana.com

పాఠశాల ఆవరణలో చెత్త, చెదారం



నవతెలంగాణ-బోధన్
బోధన్ పట్టణంలోని మార్కెట్ కమిటీ ఎదురుగా గల ఉర్దూమీడియం, తెలుగు మీడియం పాఠశాలల ఆవరణలో ఓ ప్రజాప్రతినిధి పనికిరాని చెత్త చెదారం పారేశారని స్థానికులు తెలిపారు. చెత్త చెదారంలో సన్నని ప్రమాదకర వస్తువులు ఉండడంతో విద్యార్థులు పాఠశాల ఆవరణలో తిరుగలేక, ఆడలేకపోతున్నారు. ఒకవేళ విద్యార్థులు పాఠశాల ఆవరణలో తిరిగితే వారి కాళ్లకు ప్రమాదకర వస్తువులు గుచ్చుకుని గాయాలయ్యే అవకాశం ఉంది. కావున అధికారులు స్పందించి ఈ చెత్తాచెదారాన్ని తొలగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

హామీలు అమలు చేయకుంటే పోరాటం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్



మాట్లాడుతున్న పాలడుగు భాస్కర్

నవతెలంగాణ-కంఠేశ్వర్
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సందర్భంగా ప్రజలకిచ్చిన హామీలను అమలు జరపటంలో పూర్తిగా వైఫల్యం చెందుతున్నాయని, తద్వారా క్రమంగా ప్రజల్లో అసంతృప్తి పెరుగుతుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ తెలియజేశారు. సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నాందేవ్‌వాడలో గల సీపీఐ(ఎం) కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

వివరాలు మెయిన్‌లో..



ఆరోగ్య ఉత్సవాల్లో పాల్గొన్న కలెక్టర్, ఎమ్మెల్యే, తదితరులు

అట్టహాసంగా ఆరోగ్య ఉత్సవాలు

- నర్సింగ్ కళాశాలలు, మైత్రి ట్రాన్స్ క్లినిక్‌లను వర్చువల్ ద్వారా ప్రారంభించిన సీఎం
- పాల్గొన్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నవతెలంగాణ-కంఠేశ్వర్
రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం అట్టహాసంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాల్లో భాగంగా సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఆరోగ్య ఉత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తదితరులు హాజరవగా.. ఆయా జిల్లాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలను, మైత్రి ట్రాన్స్ క్లినిక్‌లను హైదరాబాద్ నుంచి మంత్రులు దామోదర రాజనరసింహ, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, వేంనరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే దానం నాగేందర్, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చోంగ్తూ తదితరులతో కలిసి ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. స్థానికంగా నిజామాబాద్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జ్యోతి ప్రజ్వలన చేసి ఆరోగ్య ఉత్సవాల కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు.

అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి పాటుపడుతున్న తమ ప్రభుత్వానికి ప్రజలు అండదండగా నిలుస్తూ కాపాడుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. వైద్యారోగ్య శాఖ అధికారులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

సోయా పంట లోడ్ వెనక్కి

- రైతుల ఆందోళన

నవతెలంగాణ-మద్నూర్
సోయా పంట తేమశాతం చూశారు. తూకం వేశారు. బస్తాలు నింపారు. లోడ్ చేసి బోధన్ గోదాముకు పంపారు. అక్కడ నాబార్డ్ అధికారులు పరిశీలించి పంట బాగోలేదని లోడ్‌ను వెనక్కి పంపడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్తే..

మద్నూర్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో సింగిల్ విండో ఆధ్వర్యంలో నాబార్డు ద్వారా సోయా పంటను కొనుగోలు చేసేందుకు గానూ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అయితే ఇప్పటివరకు సుమారు 20వేల క్వింటాళ్ల సోయా పంటను ఈ కొనుగోలు కేంద్రం ద్వారా కొనుగోలు చేసినట్టు మార్కెట్ అధికారులు, సింగిల్ విండో అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా.. మద్నూర్ మార్కెట్ నుంచి మూడు రోజుల క్రితం సోయా తూకం వేసి ధాన్యం బస్తాలను లారీలో లోడ్ చేసి బోధన్ గోదాంకు తరలించారు. అయితే సోయా బస్తాల లారీని అక్కడి అధికారులు పరిశీలించి సోయా పంట బాగోలేదంటూ 298 బ్యాగులు సోమవారం వెనక్కు పంపారు. దీంతో రైతులు ఆందోళనకు దిగారు. ఈ విషయమై రైతులు పంట ఎందుకు వెనక్కి వచ్చిందని విండో కార్యదర్శిని ప్రశ్నించగా.. 'నేను ఏం చేయలేను. తేమశాతం పరిశీలించి పంటను కొనుగోలు చేసి నాబార్డ్ అధికారుల సమాచారం మేరకు బోధన్ గోదాంకు సోయా పంట లోడ్ చేసి పంపించాం. అక్కడ గోదాం అధికారులు పరిశీలించి పంట బాగోలేదంటూ మళ్లీ మద్నూర్ మార్కెట్ యార్డ్‌కు పంపారు. దానికి నేను బాధ్యుడిని కాదు.' అని విండో కార్యదర్శి రైతులకు సమాధానం ఇచ్చారు.

ఈ విషయమై నవతెలంగాణ జిల్లా డీఎంకు ఫోన్ ద్వారా వివరణ కోరగా.. 'పంట బాగుందా లేదా అనేది విండో అధికారులు చూడాలి. విండో అధికారుల బాధ్యత తేమశాతం చూసి తూకం చేయాలి.' అని తెలిపారు. పంట పరిశీలన నాబార్డ్ అధికారులదే ఉంటుందని నవతెలంగాణ ప్రశ్నించగా.. దానికి అధికారి సరైన సమాధానం ఇవ్వలేదు. 'నాబార్డ్ అధికారులు తగినంత లేనందున విండో అధికారులే పంటను బాగుందా లేదా అనేది పరిశీలించి కొనుగోలు చేయాలి.' అనిజిల్లా డీఎం తెలిపారు. ఏదిఏమైనా మద్దతు ధర సోయా పంట కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా సింగిల్ విండో అధికారులు, నాబార్డు అధికారులు సహకరించాలని సోయా రైతులు సంబంధిత శాఖల అధికారులకు విజ్ఞప్తి చేశారు.


సోయా పంట లోడ్ వెనక్కి రావడంతో ఆందోళనతో గుమిగూడిన రైతులు

వాతావరణం అనుకూలంగా ఉంటేనే పంటను తేవాలి



గత రెండు మూడు రోజులుగా వాతావరణం మబ్బుగా ఉండడంతో సోయా పంట రైతులు తమ పంటను అమ్ముకోవడానికి వాతావరణం అనుకూలంగా ఉన్నప్పుడే కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలి. కొనుగోలు కేంద్రం వద్ద సోయా పంట ప్లాట్ ఫారాలు మొత్తం నిండి ఉన్నాయి. పంటను తీసుకువచ్చే రైతులు ఇబ్బందులు పడకుండా వాతావరణం అనుకూలంగా ఉన్నప్పుడే తమ పంటను తీసుకురావాలి. వర్షం వస్తే పంట తడిచిపోకుండా జాగ్రత్తలు పాటించాలని రైతులకు సూచించారు.
- సింగిల్ విండో కార్యదర్శి బాబురావు

ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

నవతెలంగాణ-కామారెడ్డి
ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భూసంబంధ సమస్యలు, రుణాలు, రెండుపడక గదుల ఇళ్ల మంజూరు వంటి వాటిపై అర్జీలు వచ్చినట్టు తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులు పరిశీలించి సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ప్రజావాణిలో ఆదనపు కలెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, వి.విక్టర్, ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సీఈవో చందర్ నాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం బాల్య వివాహాల రహిత భారత్ పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. అంతకు ముందు జాతీయ వాయు కాలుష్య దినోత్సవం సందర్భంగా అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు.

రైతులకు సహాయంగా..
జిల్లాలో రైతులకు అన్ని విధాలుగా సహాయంగా ఉండేందుకు పశు వైద్యులను నియమించినట్టు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో కలిసి పశు సంవర్ధక, మత్స్యశాఖ, పాడి పరిశ్రమ ద్వారా చేపట్టిన ఒక సంవత్సరంలో సాధించిన ఎన్నో విజయాల పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశు సంవర్ధక, మత్స్య, పాడిపరిశ్రమ ద్వారా మెరుగైన పశు సంరక్షణ, చేపల ఉత్పత్తి పెంపకం, పాడి రైతులకు లాభదాయక పాల ధర, అభివృద్ధి పథంలో కోళ్ళ పరిశ్రమలతో పాటు వైద్య సేవలు అందించేందుకు పశువైద్యుల నియామకం చేపట్టినట్టు తెలిపారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు సందర్భంగా పోస్టర్‌ను ఆవిష్కరించినట్టు వివరించారు.


ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ అశిష్ సాంగ్వాన్

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

- మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్‌రెడ్డి

నవతెలంగాణ-కామారెడ్డి
విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం కామారెడ్డి పట్టణంలోని 15, 16వ వార్డులోని గురుకుల పాఠశాలను, ప్రభుత్వ వెనుకబడిన తరగతుల కళాశాల బాలికల వసంతి గృహాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ సోమవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యార్థిని విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా చూడాలనేదే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరిక అని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని పెట్టాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. మెనూ ప్రకారం ఆకు కూరగాయలను, గుడ్లు, పప్పు భోజనంలో ఉండేటట్టు చూడాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. వీటితో పాటు మంచినీటి సౌకర్యం కూడా ఉండేటట్టు చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ చాట్ల వంశీకృష్ణ, వనిత రామ్మోహన్, పిడుగు మమతా సాయిబాబా, పాత శివ కృష్ణమూర్తి, పాఠశాల ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

2కే రన్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్..

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తాలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా జిల్లా పురపాలక సంఘం ఆధ్వర్యంలో 2కే రన్‌ను నిర్వహించారు. నిజాంసాగర్ చౌరస్తా నుంచి కళాభారతి వరకు నిర్వహించిన ఈ ర్యాలీని మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ శ్రీహరి, టి.పి.ఓ గిరిధర్, ఎస్సై పర్వేజ్, జవాన్లు, మున్సిపల్ సిబ్బంది 300 మందికి పైగా పాల్గొన్నారు.


గురుకుల పాఠశాలను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందుప్రియ

పింఛన్లు వెంటనే పంపిణీ చేయాలి

- ఎంపీడీవో కార్యాలయం ఎదుట పింఛన్‌దారుల ధర్నా

నవతెలంగాణ-రెంజల్
పింఛన్లు వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట పింఛన్‌దారుల సోమవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం నవంబర్ 26న పింఛన్ డబ్బులు జమచేసినప్పటికీ ఇంతవరకు పింఛన్లు ఇవ్వకపోవడం శోచనీయమని వారు ఆందోళన వ్యక్తం చేశారు. పోస్టల్ డిపార్ట్‌మెంట్ అధికారులు.. డబ్బులు ఇంకా జమ కాలేదని, వచ్చిన వెంటనే ఇస్తామని చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయం తెలిసిన వెంటనే గ్రామ కార్యదర్శి రాజేందర్‌రావు పింఛన్ దారుల వద్దకు వచ్చి పింఛన్లు ఇవ్వడానికి చర్యలు తీసుకుంటున్నామని హామీనివ్వడంతో వారు శాంతించారు.



గుంతలుగా రోడ్డు.. పట్టించుకునే వారు లేరు..



నవతెలంగాణ-తాడ్వాయి
మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలకు వెళ్లే రోడ్డు గుంతలుగా మారడంతో పాఠశాలకు వెళ్లే సమయంలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాము నెలలో ఒక పర్యాయమైన పాఠశాలకు వెళ్లే సమయంలో రోడ్డు సరిగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. ఈ రోడ్డు గుండా ద్విచక్ర వాహనాలు సైతం వెళ్ళడానికి అనుకూలంగా లేదని సంబంధిత అధికారులు పరిశీలించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

వారసత్వ వీఆర్ఏలకు అపాయింట్‌మెంట్ లెటర్లు ఇవ్వాలి

- సిఐటియు జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్

నవతెలంగాణ-కామారెడ్డి
వారసత్వ వీఆర్ఏలకు వెంటనే అపాయింట్‌మెంట్ లెటర్లు ఇవ్వాలని సిఐటియు జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. సోమవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద వీఆర్ఏలు ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు సిఐటియు జిల్లా కన్వీనర్ కే చంద్రశేఖర్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ.. వీఆర్ఏల వారసులకు జీవో నెంబర్ 81 ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వారి పిల్లలకు, వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. వీఆర్ఏలకు అనేకానేక ఇబ్బందులు ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యోగాలు కల్పించి వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక ప్రభుత్వంగా కాకుండా కార్మిక, కర్షక, రైతు ప్రభుత్వంగా ఉండాలని తాము కోరుకుంటున్నామన్నారు. కార్మికుల సమస్యలను, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పక్కనపెట్టి ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తే గత ప్రభుత్వాలకు పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షుడు జాదవ్ దేవయ్య, అశోక్, పండరి, రాజేందర్, హనుమాన్లు, వేణు, ఉదయ్, శివ శంకర్, భూమయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న వీఆర్ఏలు, సీఐటీయూ నాయకులు చంద్రశేఖర్

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

నవతెలంగాణ-రెంజల్
మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ప్రోగ్రాం అధికారి రాజుగౌడ్, ఎన్‌హెచ్‌ఎం జిల్లా ప్రోగ్రాం అధికారిణి విశాల రాణి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో రికార్డులను వారు పరిశీలించారు. వైద్య సిబ్బంది పనితీరును ఆరోగ్య విస్తీర్ణ అధికారులతో చర్చించారు. ఆరోగ్య కార్యకర్తల పనిభారం ఎక్కువవుతుందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అదనపు బాధ్యతలు చేయాల్సిన పరిస్థితి నెలకొందని వారు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయం జిల్లా వైద్యాధికారితో చర్చించనున్నట్టు పేర్కొన్నారు. ఆరోగ్య కేంద్రంలో ఔషధాలు నిలువచేసే గది శిథిలావస్థకు చేరుకొని పెచ్చులూడి మీద పడుతున్నాయని ఫార్మసిస్ట్ మోయిస్ వారి దృష్టికి తీసుకెళ్లగా.. త్వరలోనే రూ.కోటి 50 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన భవనం ప్రారంభానికి చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. వారి వెంట జిల్లా క్వాలిటీ మేనేజర్ రాము, ఆరోగ్య విస్తీర్ణ అధికారులు కరిపే రవీందర్, చింతల శ్రావణ్ కుమార్, ఫార్మసిస్ట్ మోయిస్, ఆరోగ్య కార్యకర్తలు జమున, శ్యామల, తదితరులు పాల్గొన్నారు.


రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

రేషన్ దుకాణం ప్రారంభం

నవతెలంగాణ-నిజాంసాగర్
ఉమ్మడి మండలంలోని జక్కాపూర్, వెల్గనూర్, తుంకిపల్లి గ్రామాలలో నూతనంగా ఏర్పడిన చౌక ధరల దుకాణాలను కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు మల్లికార్జున్, రవీందర్‌రెడ్డి ఆయా గ్రామాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో రేషన్ కోసం పక్క ఊరికి వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని ప్రజల అవసరాల దృష్ట్యా చౌక ధరల దుకాణాలను గ్రామాలలోనే ఏర్పాటు చేసినట్టు వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా బోధన చేపట్టండి

- డీఐఈవో రవికుమార్
- బాలికల కళాశాల ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ
2024-25 విద్యా సంవత్సరానికి గానూ రానున్న వార్షిక పరీక్షలకు అధ్యాపకులు మిగిలిన 95 రోజులలో ప్రణాళిక బద్ధంగా బోధన చేసి 100శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపూడి రవికుమార్ ఆదేశించారు. నిజామాబాద్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపూడి రవికుమార్ సోమవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలో తరగతి గదులను, కళాశాల పరిసరాలను సందర్శించారు. కళాశాలలో అధ్యాపకుల బోధన తీరుపై విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో జిల్లా ఇంటర్ విద్య అధికారి మాట్లాడుతూ రాబోయే ఇంటర్ ప్రయోగ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయడంతో పాటు వార్షిక పరీక్షలకు మిగిలిన 95 రోజులకు ప్రణాళిక బద్ధంగా బోధన చేయాలని ఆదేశించారు. ప్రయోగ తరగతులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్జనలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక తరగతులు నిర్వహించడంతో పాటు, వారు కూడా ఉత్తీర్ణులు అయ్యేందుకు ప్రత్యేక ప్రణాళికతో భవిష్యత్ తీర్చిదిద్దాలని ఆదేశించారు. పేద, బడుగు బలహీన, మైనారిటీ, విద్యార్థులు అభ్యసిస్తున్నారని, మంచి విద్యా బోధన జరగాలని ఆదేశించారు. కళాశాలలో లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్‌ల నిర్వహణ కోసం నిధులు సమకూర్చనున్నట్టు వివరించారు. కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్, మత్తు పదార్థాల పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. సిలబస్ పూర్తి చేయడంతో పాటు అధ్యాపకులు మరోసారి రివిజన్ చేయాలని అన్నారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ వహించాలని ఆదేశించారు. కళాశాలకు సమయపాలన పాటించడంతోపాటు ఆలస్యంగా వచ్చిన వారిపై తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఫయిముద్దీన్‌తో పాటు అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డీఐఈవో రవికుమార్

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
మంగళవారం | డిసెంబర్ 03, 2024 | www.navatelangana.com

కబ్జా నుంచి కాలువను కాపాడండి

నవతెలంగాణ-బాల్కొండ



కాల్వను కబ్జానుంచి కాపాడాలని ఇరిగేషన్ అధికారులకు పలువురు సోమవారం వినతిపత్రం అందజేశారు. మండలకేంద్రంలోని లక్ష్మీ కాలువ భూమి కబ్జాకు గురైన విషయంపై బాల్కొండ ఇరిగేషన్ డిప్యూటీ అధికారి సురేష్‌కు ముప్కాల్ గ్రామ పరిరక్షణ సమితి సభ్యులు వినతి పత్రం అందజేశారు. సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామపరిరక్షణ సమితి కార్యదర్శి సంజీవ్ థామస్, సభ్యులు టి.సాయన్న, కట్ట మహేష్, గద్దల గంగారాం, జక్కుల రాము, నేర బాబూరావు, కందుల శంకర్, కంచు గంగాధర్, బోట్ల భూమన్న, అనికేశి నడ్పి రాజన్న, రాకేష్, కుమ్మరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వంద శాతం డాటా ఎంట్రీ పూర్తి

- ఎంపిడిఓ లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, విద్య, రాజకీయ, ఆర్థిక, కుల ఆధారిత జనాభా గణన డాటా ఎంట్రీ సర్వే గత నెల 29 న పూర్తి చేసినట్లు ఇందల్ వాయి మండల పరిషత్ అభివృద్ధి అధికారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం ఇందల్ వాయి మండల పరిషత్ కార్యాలయంలో " నవతెలంగాణ" తో మాట్లాడుతూ మండలంలోని 23 గ్రామలకు సంబంధించిన 12 వేల 373 సర్వే దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వాటిని సమయాని కంటే ముందే వందశాతం డాటా ఎంట్రీ పూర్తి చేయడానికి రేయింబవళ్లుపనిచేయడం వల్లనే టార్గెట్ ను ముందే చేరుకున్నట్టు చెప్పారు. దీనికి సహకరించిన వారందరికీ మండల పరిషత్ ధన్యవాదాలు తెలిపారు.

ప్రభుత్వ భూమిని గుర్తించండి



తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న పలువురు

నవతెలంగాణ-ముప్కాల్

మండల కేంద్రంలో ప్రభుత్వ భూమిని గుర్తించి మంజూరైన ప్రభుత్వ ఆసుపత్రిని ఇక్కడే నిర్మించేలా కృషి చేయాలని ముప్కాల్ గ్రామపరిరక్షణ సమితి ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో గ్రామపరిరక్షణ సమితి కార్యదర్శి సంజీవ్ థామస్, సభ్యులు టి.సాయన్న, కట్ట మహేష్, గద్దల గంగారాం, జక్కుల రాము, కందుల శంకర్, కంచు గంగాధర్, బోట్ల భూమన్న, అనికేశి నడ్పి రాజన్న, రాకేష్, కుమ్మరి శంకర్ పాల్గొన్నారు..

గొర్రెలు, మేకలకు పిపిఆర్ వ్యాక్సినేషన్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలో అన్ని గ్రామాల్లోని గొర్రెలకు మేకలకు పిపిఆర్ వాక్సినేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల పశువైద్యాధికారి ఆశ్రిత సోమవారం తెలిపారు. నవంబర్ 26 నుంచి డిసెంబర్ 11 వరకు అన్ని గ్రామాలలో మేకలకు, గొర్లకు పిపిఆర్ వాక్సినేషన్ కార్యకమం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈనెల 3న లక్ష్మాపూర్ నడిమి తండా, నాలుగున నారాయణపేట, ఐదున సికింద్రాపూర్, 6న పుప్పాలపల్లి ఏడున మాదాపూర్ గన్యాతాండ, 9 నకేష్ పల్లి, 10న జక్రంపల్లి వివేక్ నగర్ తాండ, 11న పడకల్ చందా మియాబాగ్ గ్రామాల్లో గొర్రె మేకలకు పిపిఆర్ వ్యాక్సినేషన్ ఇవ్వనున్నట్టు తెలిపారు. మండలంలోని గొర్రెల మేకల పెంపకం దారులు పి పి ఆర్ వ్యాక్సినేషన్లు వినియోగించుకోవాలని కోరారు.

ఆలూరు మండల నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగా-ఆర్మూర్

నియోజకవర్గంలోని ఆలూరు మండలం బీజేవైఎం ఉపాధ్యక్షుడు డాక్టర్ అరుణ్ కుమార్ అనారోగ్యంతో హైదరాబాదులోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి సోమవారం ఆసుపత్రికి వెళ్లి అరుణ్ కుమార్‌ను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

4 నుండి తెలంగాణ జాగృతి సమీక్ష సమావేశాలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ జాగృతి సమీక్షాసమావేశాలను ఉమ్మడి జిల్లాల వారీగా 4వ తేదీ నుంచి నిర్వహించనున్నారు. సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అధ్యక్షతన ఈ సమావేశాలు కొనసాగనున్నాయి. 4న వరంగల్, నిజామాబాద్, 5న కరీంనగర్, నల్గొండ, 6న రంగారెడ్డి, ఆదిలాబాద్, 7న హైదరాబాద్, ఖమ్మం, 8న మెదక్, మహబూబ్ నగర్ జిల్లాల సమీక్షా సమావేశాలు నిర్వహించనున్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ



లబ్దిదారులకు చెక్కును అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-బాల్కొండ

ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను సోమవారం కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నాయకుల ఆధ్వర్యంలో లబ్దిదారులకు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ చొరవతో సి ఎం ఆర్ ఎఫ్ మంజూరైన లబ్దిదారులు జ్ఞానేశ్వర్‌కు రూ.60 వేలు, నరేష్‌కు రూ.60 వేలు, లింగుబాయికి రూ.40వేలు, బి లక్ష్మికి 40 వేలు, జె గంగు 38 వేలు, యస్ సుజాత 30 వేలు, యస్ గీతా 29 వేలు, సుల్తానా బేగం 24 వేలు, పెద్ద రాజన్న 21 వేలు,ఎస్ శంకర్ 20 వేలు, జి లింబాయి 19 వేలు, పి అశ్విత్ కుమార్ 18 వేలు, జె గంగు 17 వేలు, యస్ విజయలక్ష్మి 16 వేలు,జె గంగు 16 వేలు, సాయన్న 25 వేల రూపాయల చెక్కులను మంజూరు చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సంజీవ్ గౌడ్, టౌన్ ఇన్చార్జి మోహన్ రెడ్డి, యూనుస్, శ్రీనివాస్ విక్కీ,సతీష్,రాజేశ్వర్,అన్వర్, ఇలియాస్, వాహబ్, షోహెబ్, సలావుద్దీన్, ఇంతియాజుద్దీన్, అశోక్, మజారుద్దీన్, నర్సయ్య, సన్నీ, సాయన్న, దయాకర్ పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుకోవాలి



ప్రతిజ్ఞ చేయిస్తున్న ఐకెపి సీసీ భాజన్న

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని అర్గుల్ గ్రామంలో జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం సోమవారం నిర్వహించారు. గ్రామంలోని మహిళా సంఘాలు, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామసంఘం కార్యాలయం ఆవరణలో కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణ కాలుష్యం కాకుండా చూడాలని ఐకెపి సీసీ బాజన్న అన్నారు. ఈ సందర్భంగా పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. అనంతరం కాలుష్య నియంత్రణ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, వివోఏ తదితరులు పాల్గొన్నారు.

కుర్చీలు వితరణ

నవతెలంగాణ-బాల్కొండ

తాము చదువుకున్న పాఠశాలకు పూర్వ విద్యార్థులు సహాయం అందించారు. మండల పరిధిలోని చిట్టాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి 2004-05లో చదివిన పూర్వ విద్యార్థులు కుర్చీలను వితరణ చేశారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్, నర్సారెడ్డి, రామిరెడ్డి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలు, పిల్లలపై దాడులను అరికట్టండి

- సిఐటీయు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్.. కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-కంఠేశ్వర్

దేశంలో మహిళలు, పిల్లలపై పెరుగుతున్న క్రూరమైన హింస దాడులను అరికట్టాలని సిఐటీయు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. సోమవారం సిఐటీయు ఆధ్వర్యంలో కలెక్టర్‌ద్వారా వినతి పత్రాన్ని ప్రధానమంత్రికి పంపించాలని విన్నవించారు. ఈ సందర్భంగా నూర్జహాన్ మాట్లాడుతూ.. మహిళలపై కొనసాగుతున్న వివక్షను చూసి భయాందోళనకు గురవుతున్నారన్నారు. మహిళలపై అన్ని రకాల వివక్ష, హింసను అంతం చేయడానికి, పని ప్రదేశాలలో మహిళలకు భద్రత కల్పించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్ర రాజధాని కోల్‌కతా నగరంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ట్రైనీ డాక్టర్ ఇటీవల జరిగిన దారుణమైన అత్యాచారం, హత్య ఘటనలు, మహారాష్ట్రలోని బద్లాపూర్, థానేలో నాలుగేళ్ల చిన్నారులపై అత్యాచారం, యూపీలో నర్సుపై అత్యాచారం, హత్య, అస్సాంలో అమ్మాయిపై సామూహిక అత్యాచారం, ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్లో బస్సులో జరిగిన మరో సంఘటన దేశంలోని మహిళల్లో భయాందోళనలు కలిగిస్తున్నాయని అన్నారు. ఈఘటనలు పని ప్రదేశాల్లో మహిళల భద్రత గురించి ఎన్నో ప్రశ్నలను లేవనెత్తుతున్నాయని అన్నారు.

హత్రాస్, కథువా, ఉన్నావ్ ప్రాంతాల్లో జరిగిన అత్యాచారాల సంఘటనలు పరిశీలిస్తే, ఈ కేసులలో రాష్ట్ర పరిపాలన పాలకవర్గ పార్టీలు అగ్రవర్ణ, సంపన్నులైన నేరస్థులకు బహిరంగంగానే మద్దతునిస్తున్నాయని అర్థమవుతోందన్నారు. రెజ్లర్లు లైంగిక హింసకు వ్యతిరేకంగా పోరాటంచేసినా వారికీ న్యాయం జరగలేదని తెలిపారు. మణిపూర్ ఘటన తదితర వాటిపై మౌనం వహించటం నేరస్తులను ప్రోత్సహిస్తుందని అన్నారు. మహిళలపై హింసను అరికట్టడానికి, లైంగిక కేసుల్లో చట్టపరమైన, పరిపాలనాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడి జిల్లా ప్రధాన కార్యదర్శి స్వర్ణ, సునీత, ఆశా యూనియన్ జిల్లా నాయకులు రేణుక, రాధిక, సుమలత, పుష్ప, సరిత, సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐటీయు జిల్లా కార్యదర్శి నూర్జహాన్

గాలి కాలుష్యాన్ని నియంత్రించండి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

జాతీయ గాలి కాలుష్య నియంత్రణ దినం సందర్భంగా స్థానిక దుబ్బ జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు సోమవారం అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సందర్భంగా నేషనల్ ప్రోగ్రామ్ ఫర్ క్లైమేట్ చేంజ్ అండ్ హ్యూమన్ హెల్త్ డిస్టిక్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ వినీత్ రెడ్డి మాట్లాడుతూ.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ మొక్కల్ని చెట్లను విరివిగా పెంచుతూ గాలి కాలుష్యాన్ని నియంత్రించవచ్చని అన్నారు. కమ్యూనిటీలో పాఠశాలల్లో కళాశాలలో విరివిగా గాలి కాలుష్య నియంత్రణపై చైతన్యం కలిగించే సదస్సులు నిర్వహించాలని తెలిపారు. ప్రజల్లో వంట చెరుకు ద్వారా వంట చేసే విధానానికి స్వస్తి చెప్పే విధంగా చైతన్యం కలిగిస్తూ ఎల్పిజి గ్యాస్‌ని వంట కోసం వాడేలా చూడాలని అన్నారు. వాహనాల కాలుష్యాన్ని, పొగ త్రాగడం ద్వారా కలిగే కాలుష్యాన్ని పరిశ్రమల ద్వారా వెలువడే కాలుష్యాన్ని నియంత్రించడం ద్వారా గాలి కాలుష్యాన్ని తగ్గించవచ్చని పంట వ్యర్థాలను దహనం చేయడం ఇలాంటివి డంపింగ్ యార్డుల్లో , ఎక్కడబడితే అక్కడ చెత్తకుప్పలను కాల్చి వేయడం లాంటివి చేయకూడదని కోరారు. ఎలక్ట్రానిక్ అప్లియన్సెస్ ని ఆఫ్ చేసి ఉంచడం, ప్లాస్టిక్ క్యారి బ్యాగులర్ నిషేధించడం వస్త్రాలతో చేయబడిన క్లాత్ బ్యాగులను వాడడం, ఎలక్ట్రానిక్ వాహనాలను ఉపయోగించడం విరివిగా చెట్లను నాటించడం ద్వారా కాని కాలుష్యాన్ని తగ్గిస్తూ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ని పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చని తెలిపారు. ఎన్పీసీసి హెచ్‌హెచ్ డిస్టిక్ట్ కోఆర్డినేటర్ ఘనపూర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ గాలి కాలుష్యం వల్ల కలిగే అనర్థాలపై తెలియజేస్తూ విద్యార్థులతో పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలోఎన్సిడి కోఆర్డినేటర్ వెంకటేష్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, బాలరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పలువురు

నల్ల రిబ్బన్ ధరించి సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో సోమవారం సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అన్ని విభాగాల ఉద్యోగులు నల్ల రిబ్బన్ ధరించి సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు ప్రవీణ్, జిల్లా ఉపాధ్యక్షురాలు గంగామణి మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులను అందరినీ తక్షణమే క్రమబద్ధీకరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల అన్ని కోరికలను నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో సిఆర్పి ల సంఘం జిల్లా అధ్యక్షుడు అంజయ్య, సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు సురేందర్, సలహాదారు బి.అంజయ్య, కేజీబీవీ అకౌంటెంట్ మంజుల, పిటిఐ పెద్దులు, మెసెంజర్ రతన్, తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్ళిన అటెండర్‌కు సన్మానం

నవతెలంగాణ-ఏర్గట్ల

ఏర్గట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాదాపు 18 సంవత్సరాల పాటు సేవలందించిన అటెండర్ సంజీవ బదిలీపై వేరొక పాఠశాలకు వెళ్తున్నందున పాఠశాల ఉపాధ్యాయులు ఆమెను శాలువా సన్మానించారు. పాఠశాలకు ఆమె అందించిన సేవలు అమూల్యమైనవని కొనియాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణాచారి, ఉపాధ్యాయులు మునీరోద్దీన్, ప్రసాద్, పవన్, రాజ నర్సయ్య, విజయ్, రాజేందర్, ప్రవీణ్ శర్మ, గంగాధర్, నరేష్, శ్రీనివాస్, జ్యోతి, సబిత, సమత, ట్వింకిల్ పాల్గొన్నారు.

అడవుల సంరక్షణ మన అందరి బాధ్యత

- అటవీ సెక్షన్ అధికారి పి.బాపూరావు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

అడవులను సంరక్షించుకోవడం మన అందరి బాధ్యత అని అటవీ సెక్షన్ అధికారి పి.బాపూరావు అన్నారు. సోమవారం కమ్మర్‌పల్లి అటవీ రేంజ్ పరిధిలోని కోనాపూర్ సెక్షన్ ఇనాయత్ నగర్ తండాలో గిరిజనులకు అడవుల సంరక్షణ సంబంధించి అడవికి నిప్పు... నివారణ చర్యలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోనాపూర్ సెక్షన్ అధికారి పి.బాపూరావు అవగాహన కల్పించారు. చెట్లను నరకడం అటవీ చట్టం ప్రకారం నేరం అన్నారు. ప్రస్తుతం మనం అడవులను సంరక్షించడం ద్వారా భవిష్యత్తు తరాలకు ప్రాణవాయువును అందించవచ్చున్నారు. పర్యావరణ పరిరక్షణకు అడవులను సంరక్షించడమే మార్గమన్నారు. అడవిలోకి వెళ్లే గిరిజనులు చుట్ట బీడీ కాల్చి నిప్పు ఆర్పకుండా పారేయొద్దని సూచించారు. అడవికి నిప్పు అంటుకుంటే వన్యప్రాణులు అగ్ని ప్రమాదాల బారిన పడతాయన్నారు. అడవులను కాపాడడంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. కోనాపూర్ అటవీ బీట్ అధికారి పవన్ కుమార్, ఇనాయత్ నగర్ బీట్ అధికారిణి శ్రీదేవి, ఇనాయత్ నగర్ మాజీ సర్పంచ్ సునావత్ లస్కర్, తండా పెద్దలు, గిరిజనులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అటవీ సెక్షన్ అధికారి

వికలాంగుల సమస్యలను పరిష్కరించండి

- ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ- నవీపేట్

తమ సమస్యలను పరిష్కరించాలని మండలంలోని సిరన్ పల్లి గ్రామంలో వికలాంగుల జాతీయ వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి సోమవారం విన్నవించారు. ఈ సందర్భంగా వికలాంగుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ఏషాల గంగాధర్ మాటాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు 6000 పింఛన్ ప్రతి నెల 5వ తేదీ లోపు చెల్లించాలని అదేవిధంగా బ్యాగ్ లాక్ పోస్టులను వికలాంగులతో భర్తీ చేయాలని, డబుల్ బెడ్ రూమ్, రేషన్ కార్డు, అంత్యోదయ కార్డులు, బస్సు, రైలు పాసులు ఇవ్వాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెడుతున్న ప్రతి పథకంలో వికలాంగులకు ప్రత్యేక రిజర్వేషన్ ఇవ్వాలని లేనియెడల డిసెంబర్ 9వ తేదీన చలో ఇంద్ర పార్క్ హైదరాబాద్ కార్యక్రమానికి వికలాంగులు పెద్ద సంఖ్యలో హాజరై నిరసన వ్యక్తం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గైని రాములు, షేక్ నజీర్, సాయమ్మ రాజేష్ వర్మ, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

నిర్మల హృదయ పాఠశాలలో గ్రంథాలయ వారోత్సవాలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నిర్మల హృదయ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రంథాలయ ఛైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి, సెంట్రల్ లైబ్రరీ డిప్యూటీ ఇన్‌చార్జ్ రాజీ రెడ్డి, సెంట్రల్ లైబ్రరీ ఛైర్మన్ తారకం హాజరై గ్రంథాలయ వారోత్సవ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మరింతగా పుస్తక పఠనం అలవాటు చేయడానికి డిసెంబర్ 2 నుండి డిసెంబర్ 7 వరకు వివిధ పోటీలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే పోస్టర్ మేకింగ్, ఫాస్ట్ రీడింగ్, అవగాహన, శీఘ్ర పఠనం, పుస్తకాలు, రచయితల పేర్లను గుర్తించడం, పుస్తక సమీక్ష, మౌఖిక పరీక్ష, అర్థాలను వెతకడం, ప్రియమైన రచయితకు ఉత్తమ ఉపహారం రాయడం, పదజాల అభివృద్ధి, శీర్షికపై వ్యాకరణ అంశాలు, గాంభీర్యంగా చదవడం, బుక్ మార్క్ మేకింగ్ వంటి పోటీలు నిర్వహిస్తున్నారని ప్రిన్సిపల్ తెలిపారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు పాఠశాల కార్యదర్శి రెవరెండ్ సిస్టర్ డాక్టర్ యు. నిర్మల, ప్రధానోపాధ్యాయులు రెవరెండ్ సిస్టర్ సరిత, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులను పరామర్శించిన నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని పెర్కిట్‌లో సిరంపురం అశోక్ శ్రీరాంపూర్ దగ్గర జరిగిన ప్రమాదం లో మరణించారు. వారి కుటుంబ సభ్యులను సోమవారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి పరామర్శించారు. వీరితో పాటు బిజెపి అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు, సొసైటీ చైర్మన్ పెంట బోజారెడ్డి తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తుంది

- కాంగ్రెస్ నాయకులు అయ్యప్పల శ్రీనివాస్



మాట్లాడుతున్న అయ్యప్పల శ్రీనివాస్

నవతెలంగాణ-ఆర్మూర్

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తుందని కాంగ్రెస్ నాయకులు అయ్యప్ప శ్రీనివాస్ అన్నారు. పట్టణంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వినయ్ రెడ్డిని బిజెపి నాయకులు విమర్శించడం సరికాదని అన్నారు. ప్రాంతం అభివృద్ధి కోసం వినయ్ రెడ్డి మంత్రులను కలిసారని వారు చెప్పారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఆర్మూర్ ప్రాంతంలో ఏర్పాటయితే అందరికీ సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని పట్టణ ఏఎంసీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్ ప్రశ్నించారు?. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి సొంత ఖర్చులతో ఇండ్లు కట్టిస్తానని, రూపాయికే పేదలకు కార్పొరేట్ వైద్యం అందిస్తామన్న హామీ ఏమైందన్నారు?. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల వేతనాలు పెంచి పర్మినెంట్ చేయాలి

- ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్

నవతెలంగాణ-ఆర్మూర్

గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికులందరినీ వెంటనే పర్మినెంట్ చేయాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐఎప్‌టీయు) రాష్ట్ర అధ్యక్షులు దాసు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జీపీ గంగాధర్ అధ్యక్షతన పట్టణంలో గ్రామపంచాయతీ కార్మికుల విస్తృత సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సఫాయి కార్మికులకు మద్దతు ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తోందని వెంటనే పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచి పర్మినెంట్ చేసి సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. సమనా పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం 26వేలు, పిఎఫ్, ఈఎస్ఐ వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచి పర్మినెంట్ చేయాలని, పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని , పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిసెంబర్ 6న హైదరాబాద్లో కార్మిక సంఘాల ప్రతినిధులతో జేఏసీ ఏర్పాటు చేయబోతున్నట్లు దాసు తెలిపారు. సమావేశంలో యూనియన్ జిల్లా నాయకులు అబ్దుల్, పోశెట్టి, సొప్పరి గంగాధర్, భానుచందర్, సుధాకర్,నరాటి లక్ష్మణ్,శేఖర్, రాజన్నభారతి, సర్వర్ లక్ష్మి, నర్సంగ్పల్లి గంగన్న, ముప్కాల్ పోశెట్టి, అనంత్, ఈదుల గంగమని, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

బూటకపు ఎన్కౌంటర్లపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలి

- ఐఎఫ్‌టీయు శ్రామిక స్పందన

ములుగు జిల్లాలోని చల్పక అటవీ ప్రాంతంలో మావోయిస్టు పార్టీ నాయకులను పట్టుకొని బూటకపు ఎన్కౌంటర్ పేరుతో చంపడాన్ని ఐఎఫ్‌టీయు శ్రామిక స్పందన తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. నిరాయుధులను అన్నంలో విషం పెట్టి స్పృహ కోల్పోయిన తర్వాత పట్టుకుని చంపడం దారుణమని అన్నారు. మావోయిస్టు పార్టీ ని శాంతి భద్రతల సమస్యగా కాకుండా సామాజిక, ఆర్థిక, రాజకీయ కోణంలో పరిశీలించి వారితో శాంతి చర్చలు జరపాలని ప్రభుత్వాన్ని కోరారు. ములుగులో జరిగిన బూటకపు ఎన్కౌంటర్ పై నిపుణులైన ఫోరోనిక్స్ అధికారులతో పోస్టుమార్టం నిర్వహించాలన్నారు. సిట్టింగ్ జడ్జ్ చే న్యాయ విచారణ జరిపించి నిజా నిజాలను తేల్చాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించాలి


విద్యార్థులతో జడ్పీటీసీ, అధికారులు

నవతెలంగాణ-దోమకొండ

దోమకొండ మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో ఒకేషన్‌లు కోర్సు విద్యార్థుల శిక్షణ కార్యక్రమాన్ని మాజీ జడ్పీటీసీ తీర్మల్‌గౌడ్, అధికారులు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉత్తమ స్థాయిలో ర్యాంకులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వసంత్, రజిత, విద్యార్థులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన


మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని మోషన్‌పూర్ ప్రాథమిక పాఠశాలలోని మధ్యాహ్న భోజనాన్ని ఎంఈఓ ఆనంద్ రావు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పరిసరా ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని, భోజనంలో ఎలాంటి పురుగులు రాకుండా చూడాలని, బియ్యంలో పురుగులు ఉంటే వెంటనే సంబంధిత అధికారికి తెలియపరచాలని సూచించారు. నాణ్యమైన కూరగాయలతో భోజనం అందించాలని సూచించారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, సిఆర్పి మహమ్మద్ తదితరులున్నారు.

కూరగాయలను సాగు చేయాలి

- జిల్లా వ్యవసాయాధికారి వాజిద్ హుస్సేన్
- రైతులకు అవగాహన


అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారులు

నవతెలంగాణ-రెంజల్

కూరగాయలను సాగు చేయాలని జిల్లా వ్యవసాయాధికారి వాజిద్ హుస్సేన్ అన్నారు. సోమవారం మండలంలోని నీలా క్యాంప్‌లో కూరగాయల సాగుపై స్థానిక రైతులకు జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్ అవగాహన కల్పించారు. బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలో సబ్సిడీపై కూరగాయల సాగు చేయాలని రైతులకు సూచించారు. తీగజాతి పంటలైన బీర, కాకరకాయ సాగుకు అవసరమైన సిమెంట్ పోల్స్‌ను సబ్సిడీపై ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన రైతులకు సూచించారు. ఆసక్తి కలిగిన రైతులు వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి కూరగాయల సాగుపై ఆసక్తి కనబరచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు అజయ్, సాయిలు, రైతులు ఎమ్మెల్ రాజు, రమేష్, మరియా దాస్ తదితరులున్నారు.

ఆస్పత్రి స్థలం దాతలకు సన్మానం



నవతెలంగాణ-పర్ని(చందూర్)

మండలంలోని ప్రజల ఆరోగ్యం మేరకు 30 పడకల ఆసుపత్రి మంజూరైంది. ఆసుపత్రి నిర్మాణానికి స్థలం లేకపోగా చందూర్ గ్రామానికి చెందిన ముప్పానేని చంద్రవతి, విద్యాసాగర్ దంపతులు ప్రధాన రహదారి పక్కన అర ఎకరం భూమిని మారుతినగర్‌లో విరాళంగా అందజేశారు. అందుకు దంపతులకు మండల నాయకులు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ సర్పంచ్‌లు కర్లం సాయరెడ్డి, మాజీ జడ్పీటీసీ అంబర్‌సింగ్, ప్యాక్స్ చైర్మన్ ప్యారం అశోక్ యాదవ్, సత్యనారాయణ, దేవి సింగ్, వైస్ ఎంపీపీ దశగౌడ్, అరికెలా సాయరెడ్డి, హైమద్, ఏఎంసి డైరెక్టర్ సుధాకర్‌రావు, రాంరెడ్డి, మండల పెద్దలు తదితరులున్నారు.

ప్రజావాణికి దరఖాస్తులు నిల్


తాడ్వాయి : ప్రజావాణిలో అధికారులు

నవతెలంగాణ-పిట్లం/తాడ్వాయి

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు రాలేదని తహసీల్దార్ వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజావాణి కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, ఆర్ఐ శీతల్, ఐకెపి ఏపిఎం శిరీష, ఐసిడిఎస్ పిట్లం క్లస్టర్ సూపర్‌వైజర్ రేణుక, గిరిజన సంక్షేమ బాలుర వసతి గృహ వార్డెన్ శాంతి, బిసి బాలికల వసతి గృహ వార్డెన్ గంగ వీణ తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఎలాంటి ఫిర్యాదులు రాలేదని తహసీల్దార్ రహీముద్దీన్ సోమవారం తెలిపారు ఈ సమావేశానికి మండల అభివృద్ధి అధికారి సయ్యద్ సాజిద్ అలీ, వైద్య, విద్య, ఐసిడిఎస్ తదితర శాఖల అధికారులు హాజరైనట్టు తెలిపారు.

శిక్షణ పొందిన మహిళలకు ప్రశంసపత్రాలు అందజేత


ప్రశంసాపత్రాలను అందజేస్తున్న డీఆర్‌డీఓ

నవతెలంగాణ -భిక్కనూర్

భిక్కనూర్ సమైక్య తరపున మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన విజయ, లక్ష్మి హోటల్ మేనేజ్మెంట్‌లో పది రోజులు హైదరాబాద్‌లో శిక్షణ పొందారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన మహిళలకు డిఆర్‌డిఓ సురేందర్ ప్రశంసపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు ఆర్థిక పరిపుష్టి సాధించి వ్యాపార రంగంలో ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎం రమేష్ బాబు, ఏపిఎం శ్రీనివాస్, జిల్లా సమైక్య అధ్యక్షురాలు రాజమణి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవితను కలిసిన బీఆర్ఎస్ నాయకులు


ఎమ్మెల్సీ కవితకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-ఎడపల్లి

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఎడపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు సోమవారం హైదరాబాదులోని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమె ఆరోగ్య విషయాలను తెలుసుకున్న అనంతరం బోధన్ నియోజకవర్గ పరిధిలోని మండలాల వారీగా బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు మరింత కృషి చేయాలని ఆమె సూచించినట్టు తెలిసింది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. పక్షం రోజుల్లోగా బోధన్ నియోజకవర్గంలో తన పర్యటన ఉంటుందని ఎమ్మెల్సీ కవిత నాయకులకు హామీ ఇచ్చినట్టు సమాచారం. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ కవితను కలిసిన వారిలో కుర్నపల్లి తాజా మాజీ సర్పంచ్ సావిత్రి రవీందర్ గౌడ్, ఎమ్మెస్ ఫారం, జమలం, బ్రాహ్మణపల్లి గ్రామాల మాజీ ఎంపీటీసీ సుధా నాగేందర్‌రెడ్డి, నాయకులు గడ్డం శ్రీనివాస్, మహబూబ్, కొండ సాయిలు, గంగాధర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

సెపక్ తక్రా పోటీలకు ఎంపిక


ఎంపికైన విద్యార్థులు

నవతెలంగాణ-గాంధారి

రాష్ట్రస్థాయి యు-14 బాలబాలికల సెపక్ తక్రా పోటీలకు మండలంలోని గౌరారం కలాన్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రఘునాథ్, సరిత రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీహరి, వ్యాయామ ఉపాధ్యాయుడు సత్యం సోమవారం తెలిపారు. పోతంగల్ కలాన్ గ్రామంలో నిర్వహించిన సెపక్ తక్రా పోటీల్లో విద్యార్థులు ప్రతిభ చాటినట్టు తెలిపారు. డిసెంబర్ 1 నుంచి 3 వరకు కామారెడ్డి జిల్లాలోని బాయ్స్ హైస్కూల్‌లో జరుగుతున్న రాష్ట్రస్థాయి పోటీలో వీరు పాల్గొననున్నారని తెలిపారు. పాఠశాల నుంచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపింది.

విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి

- కామారెడ్డి రోటరీ క్లబ్ అధ్యక్షుడు రాజా నరసింహారెడ్డి

నవతెలంగాణ-గాంధారి

విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కామారెడ్డి రోటరీ క్లబ్ అధ్యక్షుడు రాజా నరసింహారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గుడిమెట్ గ్రామంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 22 మంది విద్యార్థులకు రూ.10వేలు విలువ కలిగిన టై, బెల్ట్, ఐడి కార్డ్స్, కుర్చీలను రోటరీ క్లబ్ కామారెడ్డి ఆధ్వర్యంలో వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి క్లబ్ అధ్యక్షులు రాజా నరసింహారెడ్డి మాట్లాడుతూ.. రోటరీ క్లబ్ కామరెడ్డి సమాజంలో అనేక సహాయ సహకారాలు అందించడానికి అనేక రంగాలలో కృషి చేస్తుందని తెలిపారు. అందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలలోని పేద విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడానికి కృషి చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి దాత హరినాథ్ చేనేత సహకార సంస్థ అధ్యక్షులు కామారెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు వస్తువులను బహూకరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ సెక్రటరీ సత్యనారాయణ, ట్రెజరర్ కృష్ణ హరి, సీనియర్ రొటేరియన్స్ శంకర్, నాగభూషణం, భాస్కర్, ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, పోషకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

శివరాజ్ దేశాయ్ కుటుంబ సభ్యులకు మండవ పరామర్శ


పరామర్శిస్తున్న మండవ

నవతెలంగాణ-కోటగిరి

మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి శివరాజ్ దేశాయ్, వారి కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మండవ వెంకటేశ్వరరావు సోమవారం పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట నాయకులు డాక్టర్ సునీల్ కుమార్, గంగాధర్ దేశాయ్, వెనిగళ్ళ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

కాలుష్య నియంత్రణ అందరి బాధ్యత

- వైద్యాధికారి డాక్టర్ హిమబిందు


ప్రతిజ్ఞ చేస్తున్న వైద్యాధికారిణి, సిబ్బంది

నవతెలంగాణ-లింగంపేట్

కాలుష్య నియంత్రణ అందరి బాధ్యత అని వైద్యాధికారి డాక్టర్ హిమబిందు అన్నారు. సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లింగంపేట్ బాలుర ఉన్నత స్కూల్, బాలికల పాఠశాలలో, ఇతర పాఠశాలలో కాలుష్య నియంత్రణపై విద్యార్థులతో, సిబ్బందికి ప్రతిజ్ఞ చేయించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇంటివద్ద, పాఠశాలలో, ఆఫీస్‌ల వద్ద ఒక గది నుంచి బయటకు వెళ్ళేటప్పుడు అన్ని విద్యుత్ పరికరాలు, ఫ్యాన్స్, ఏసీ, మెదలైనవి ఆఫ్ చేయాలన్నారు. నీటిని వృథా చేయకుండా ఉండాలని చెత్త డబ్బాలలో తప్పా ఇతర ప్రాంతాల్లో చెత్త వేయవద్దని సూచించారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 2వ తేదీన జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం జరుపుకుంటామని తెలిపారు. మన చుట్టూ ఉన్న వాయు, నీరు, నేల, కాలుష్యంపై అవగాహన పెంచుకోవడానికి, దానిని నియంత్రించడానికి ప్రయత్నించే రోజు ఈ రోజని వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్స్ ఫారిదా, యాదగిరి, సమత, ల్యాబ్ టెక్నీషియన్ సుభాష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు రాజేశ్వరి, భాగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజకీయ బిక్ష పెట్టిన పోచారంపైనే అభండాలా?

- కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు


మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-నసురుల్లాబాద్

రాజకీయ భిక్షపెట్టిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డికి, మాజీ జడ్పీటిసి సతీష్ నమ్మక ద్రోహం చేశారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మండలంలోని మల్లాపూర్ గ్రామంలో మాజీ జెడ్పిటిసి సతీష్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి పోచారం కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు, వ్యక్తిగత ఆరోపణలు చేయడంతో దీనికి నిరసనగా.. సోమవారం కాంగ్రెస్ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజకీయ భిక్షపెట్టడంతో మండలంలో నియంతపాలన సాగిస్తూ పోచారం అభిమానులకు, అధికారులకు భయభ్రాంతులకు గురిచేస్తూ, మండలంలో అధికారులకు బెదిరిస్తూ 90శాతం కాంట్రాక్టర్ పనులు చేసుకున్నాడని ఆరోపించారు. ఆర్థిక అభివృద్ధి చెంది నేడు రాజకీయ బిక్షపెట్టిన నేతపైనే అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని మరోసారి ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తే భౌతిక దాడులు తప్పవని హెచ్చరించారు. ఇందులో రాజకీయంగా వ్యక్తిగతంగా నష్టపోయిన పోచారం అభిమానులు ఒకరు సతీష్ చేసిన నమ్మకద్రోహ వివరాలను వెల్లడించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ యామ రాములు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శంకర్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఆరిఫ్, మాజీ సర్పంచ్ సానెపు గంగారం, తిమ్మాపూర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ, యువజన నాయకులు శశికాంత్ తదితరుల పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి ప్రభుత్వానివి 6 అబద్ధాలు.. 66 మోసాలు

- బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణా తారా


చార్జిషీట్ విడుదల చేస్తున్న బీజేపీ నాయకులు

నవతెలంగాణ-కామారెడ్డి

రేవంత్‌రెడ్డి ప్రభుత్వానివి 6 అబద్ధాలు.. 66 మోసాలు అని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణా తారా విమర్శించారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బీజేపీ జిల్లా కార్యాలయంలో బీజేపీ నాయకులు రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై చార్జిషీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా అధ్యక్షురాలు అరుణా తారా మాట్లాడుతూ తెలంగాణ ప్రజల పరిస్థితి పెనంపై నుండి పొయ్యిలో పడ్డట్టు అయ్యిందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై వ్యతిరేకతతో కాంగ్రెస్‌కు ఓటు వేస్తే ప్రజలను అంతకు మించి ఇబ్బందులకు గురి చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణరెడ్డి, సీనియర్ నాయకులు మురళీధర్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాణాల లక్ష్మారెడ్డి, నీలం చిన్న రాజులు, రంజిత్ మోహన్ జిల్లా ప్రధాన కార్యదర్శులు నరేందర్ రెడ్డి, రవీందర్ రావు, నాయకులు శ్రీకాంత్, శ్రీనివాస్, లింగరావు, వేణు, తదితరులు పాల్గొన్నారు.

విధుల్లోకి కొత్త కానిస్టేబుళ్లు

- పలు పోలీస్‌స్టేషన్‌లలో రిపోర్ట్

నవతెలంగాణ-విలేకరుల బృందం

ఇటీవలే శిక్షణ పూర్తి చేసుకున్న నూతన కానిస్టేబుళ్లు వివిధ మండల కేంద్రాల్లోని పోలీస్‌స్టేషన్‌లో రిపోర్ట్ చేశారు.

తాడ్వాయి : తాడ్వాయి పోలీస్ స్టేషన్లో నూతనంగా నలుగురు పోలీసు కానిస్టేబుల్స్ విధుల్లోకి వచ్చినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. శిక్షణ పొందిన అనిల్, వంశీ, వాజిద్, సౌజన్య ఆదివారం నుంచి విధులు చేపట్టినట్లు తెలిపారు.

రెంజల్ పోలీస్‌స్టేషన్ ఐదుగురు కానిస్టేబుల్స్ రాక..

రెంజల్ : రెంజల్ పోలీస్ స్టేషన్‌కు నూతనంగా ఐదుగురు పోలీస్ కానిస్టేబుల్ వచ్చినట్టు ఎస్సై ఈ.సాయన్న తెలిపారు. నూతనంగా ఉద్యోగం సాధించిన ఎల్.ప్రణీత్, బాల్యతిరావు, ఎస్కే జావీద్, నీరజ, రాశి బాధ్యతలను చేపట్టారని ఆయన పేర్కొన్నారు.

నేడు రెంజల్‌కు ఎమ్మెల్యే రాక

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి మంగళవారం రానున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు మోబీన్ ఖాన్ తెలిపారు. రెంజల్ గ్రామంలోని మాచాపురం రోడ్డు మరమ్మతులకు రూ.20 లక్షల నిధులు మంజూరు కాగా ఆ పనులను, శివాలయం నుంచి ఇండియన్ గ్యాస్ వరకు రోడ్డు మరమ్మతులకు ఆరు లక్షల రూపాయలు మంజూరు కాగా ఆ పనులను ఎమ్మెల్యే ప్రారంభించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

రాంపూర్ ఉన్నత పాఠశాలలో 'సోషల్ డే'


సోషల్ డే నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయురాలు

నవతెలంగాణ-పిట్లం

మండలంలోని రాంపూర్ (కలాన్) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోషల్ డేను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాదిరి అసెంబ్లీ నిర్వహణలో భాగంగా విద్యార్థులు ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రులుగా, ప్రతిపక్ష నేతలుగా, స్పీకర్‌గా పదవులు చేపట్టారు. శాసనసభ వ్యవహారాలు, ప్రతిపాదనలు, సంక్షేమ పథకాల అమలు తీరు, ప్రతిపక్ష నేత పాత్ర, తదితర అంశాలను విద్యార్థులు కండ్లకు కట్టినట్లు శాసన సభను విజయవంతంగా కొనసాగించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత మాట్లాడుతూ.. ప్రభుత్వ పాలన, అమలు తీరుపట్ల విద్యార్థులకు అవగాహన పెంపొందించేందుకు గానూ సోషల్ డేను నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది విట్టయి బాబా, బుజ్జయ్య, పోతన, శివ నాగేశ్వరరావు, స్వరూప, నీలిమా, పుష్పలత, సిఆర్పి గోపాల్ ఠాకూర్, పిఈటి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జాతీయ అవార్డుకు నీరడి రవి ఎంపిక



నవతెలంగాణ-రెంజల్

బహుజన సాహిత్య అకాడమీ ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి బహుజన సాహిత్య అకాడమీ పనిచేస్తుందని, బహుజన జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డుకు మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి నీరడి రవికి ఆహ్వానం పత్రాన్ని అందజేశారు. నీరడి రవి సంఘ సేవకుడిగా, ఉద్యమకారుడిగా ఎన్నో పోరాటాలు చేసిన వ్యక్తిగా గుర్తింపు పొందారని, అట్రాసిటీ చట్టాన్ని రద్దు చేస్తామని అప్పట్లో మోడీ సర్కారు చెప్పడంతో చలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలక భూమిక పోషించారన్నారు. మాల మహానాడు ఉపాధ్యక్షుడిగా గతంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద అరెస్ట్ అయ్యారని, వీటన్నింటిని తెలుసుకున్న సెలక్షన్ కమిటీ ఆయనను జాతీయ అవార్డుకు ఎంపిక చేసిందని, డిసెంబర్ 15న దేశ రాజధాని న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన జాతీయ కాన్ఫరెన్స్‌లో ఆయన అవార్డు అందుకోనున్నారని ఆయన పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నూతన కమిటీ ఎన్నిక

- రాష్ట్ర అధ్యక్షులుగా కొంగల వెంకట్, కార్యదర్శిగా చవాన్ సుభాన్ సింగ్


రాష్ట్ర అధ్యక్షుడు కొంగల వెంకట్

నవతెలంగాణ-కామారెడ్డి

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు కొంగల వెంకట్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం కామారెడ్డి పట్టణంలో రాష్ట్ర విద్య మహాసభలు నిర్వహించామని, ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిల్ సమావేశం నిర్వహించగా.. ఈ సమావేశంలో వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, రాష్ట్రబాధ్యులు పాల్గొన్నారు. వీరందరి సమక్షంలో రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చవాన్ సుభాన్ సింగ్, అసోసియేట్ అధ్యక్షులుగా గద్వాల జిల్లాకు చెందిన ఆర్.హనుమన్న, సంగారెడ్డి జిల్లాకు చెందిన కుర్రి చంద్రశేఖర్, కామారెడ్డి జిల్లాకు చెందిన ఎం.కాన్సీరాం, నారాయణపేట్ జిల్లాకు చెందిన డి.పరందాములు, రంగారెడ్డి జిల్లాకు చెందిన బసప్ప, కామారెడ్డి జిల్లాకు చెందిన బాదావత్ చంద్రశేఖర్, నిజామాబాద్ జిల్లాకు చెందిన సట్ల యాదయ్య, రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన వారం లక్ష్మీనారాయణను ఎన్నుకున్నట్టు తెలిపారు. ఉపాధ్యక్షులుగా కామారెడ్డి జిల్లాకు చెందిన క్యకయ్య, సంగారెడ్డి జిల్లా నిమ్మల కృష్ణయ్య, కరీంనగర్ జిల్లా సందనగిరి మల్లేశం, మెదక్ జిల్లా పేర్క నరేష్, కామారెడ్డి జిల్లా పవర్ హీరలాల్, రాజన్న సిరిసిల్ల జిల్లా మారంపల్లి రాజన్న, నిజామాబాద్ జిల్లా గంధం విజయలక్ష్మి, కరీంనగర్ జిల్లా నూనె రమేష్, కామారెడ్డి జిల్లా పాండురంగం, హైదరాబాద్ విజయకుమార్, మేడ్చల్ బాలయ్యను ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నామన్నారు. సహాయ కార్యదర్శిగా పోతుల నారాయణ, ముఖేష్, ఎర్రోళ్ల అమృత, ఈ రాజన్న, బురక్ గణేష్, నీరడి సాయన్న, బోరు కృష్ణయ్య, రాథోడ్, సురేందర్‌ను ఎన్నుకున్నట్టు వివరించారు. మహిళా కార్యదర్శులుగా మెదక్ జిల్లాకు చెందిన కె.ఉమారాణి, హైదరాబాద్‌కు చెందిన మీనా కుమారులను ఎన్నుకోగా, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులుగా నారాయణపేట జిల్లా సాయప్ప, నాగర్ కర్నూల్ జిల్లా గట్టయ్య, నిర్మల్ జిల్లా లింగన్నను ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీ 2024 నుంచి 2026 రెండు సంవత్సరాల కాల పరిమితితో పని చేయనున్నట్టు వివరించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
మంగళవారం | డిసెంబర్ 03, 2024 | www.navatelangana.com

కేజీబీవిలో తాత్కాలిక ఉపాధ్యాయుల పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-మాక్లూర్

మండలం కేంద్రంలో గల కెజిబివి పాఠశాలలో తాత్కాలిక ప్రతిపాధికన ఉపాధ్యాయులకోసం దరఖాస్తులు స్వీకరిస్తునట్లు ప్రిన్సిపాల్ స్రవంతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తాత్కాలిక పద్దతిన ఇంగ్లీష్ మీడియం బోధించడానికి. డిగ్రీ, బిఇడి ఉతీర్ణులైన మహిళా అభ్యర్థుల నుంచి మంగళశారంనుండి ఈనెల 4 వరకు దరఖాస్తులు స్వీకరిస్తునట్లు ప్రిన్సిపాల్ చెప్పారు. ఆసక్తి గల అభ్యర్థులు రెండు సెట్ల జిరాక్స్ విద్యార్హతల ధ్రువపత్రాలు, పాస్ పోర్ట్ సైజ్ రెండు ఫొటోలు, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు దరఖాస్తు ఫారానికి జతపరచి కెజిబివి పాఠశాలలో అందించాలని పేర్కొన్నారు. వాచ్ మెన్ ఖాళీగా ఉందని ఆసక్తి గల వారు పదవ తరగతి ఉత్తీర్ణులైన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన మగ్గిడి విద్యార్థులు

నవతెలంగాణ-ఆర్మూర్



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయ బృందం

రాష్ట్రస్థాయి బీచ్ వాలీబాల్ పోటీలో మండలంలోని మగ్గిడి పాఠశాల విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచినట్టు వ్యాయామ ఉపాధ్యా యులు మధు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల బాలికలు రిషి, ప్రియ, హిమప్రియ లను ప్రధానోపాధ్యాయు రాలు హరిత అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బందం కిషన్, గోవర్ధన్, శ్రీనివాస్, గీత, సురేష్, గంగాధర్ బొచ్కర్ శ్రీనివాస్, రాధా, సంధ్య, షర్మిల, తదితరులు పాల్గొన్నారు.

బాలికల కబడ్డీ జిల్లా జట్టు ఎంపికలు



బాలికల కబడ్డీ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

నవతెలంగాణ-ముప్కాల్

మండల కేంద్రంలోని 'భూదేవి ఇండోర్ స్టేడియం'లో ఇంటర్ డిస్ట్రిక్ట్ కబడ్డీ ఛాంపియన్ షిప్ ఉమెన్స్ (బాలికల) నిజామాబాద్ జిల్లా జట్టును ఎంపిక కోసం సోమవారం సెలెక్షన్స్ ప్రారంభించినట్టు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గంగాధర్ రెడ్డి తెలిపారు. ఎంపిక కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా జిల్లా కబడ్డీ సంఘం ఉపాధ్యక్షులు శ్రవణ్ రెడ్డి హాజరైనట్లు పేర్కొన్నారు. 20 మంది క్రీడాకారినుల నుంచి 12 మందిని ఫైనల్ చేస్తామన్నారు. హైదరాబాద్‌లో డిసెంబర్ 7 నుండి 10 వరకు జరిగే 71వ సీనియర్ కబడ్డీ ఛాంపియన్ షిప్‌లో ఎంపికైన జిల్లా జట్టు పాల్గొంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉష క్రీడా జిల్లా అధ్యక్షులు ఏలేటి గంగాధర్, పీడీలు రాజ్ కుమార్, ప్రసాద్, మూన్ రాజ్, ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ సభ్యులు అంజయ్య, టి.సాయన్న, జి.గంగారాం, మోతె గంగారెడ్డి, సంజీవ్ థామస్, సాయిలు, రాకేష్, కనకయ్య, ముస్కు శ్రీను తదితరులు పాల్గొన్నారు..

విద్యుత్ ప్రజావాణిలో ఫిర్యాదులు నిల్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని రెండు సబ్ స్టేషన్లలో సోమవారం నిర్వహించిన విద్యుత్ ప్రజావాణిలో ఫిర్యాదులు రాలేవని సబ్ స్టేషన్ల ఏఇలు తెలిపారు. మండల కేంద్రంలోని సబ్ స్టేషన్లో ఏఈ ప్రవీణ్ ప్రజావాణి నిర్వహించగా ఒక దరఖాస్తు కూడా రాలేదని తెలిపారు. మండలంలోని పడకల్ గ్రామంలోని సబ్‌స్టేషన్లో ఏఇ భాస్కర్ విద్యుత్ ప్రజావాణి నిర్వహించగా ఒక్క దరఖాస్తు కూడా రాలేదని తెలిపారు.

సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషిచేయాలి

- టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్‌కుమార్

నవతెలంగాణ కంఠేశ్వర్

టీఎన్జీవో ఆర్మూర్ యూనిట్ ఆధ్వర్యంలో యూనిట్ అధ్యక్షులు షికారి రాజు, యూనిట్ కార్యదర్శి గోవర్ధన స్వామి, అధ్యక్షతన టీఎన్జీవో జిల్లా కార్యాలయం నందు ఏర్పాటుచేసిన టీఎన్జీవో ఆర్మూర్ యూనిట్ అత్యవసర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. యూనిట్ కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న బాధ్యులు ఉద్యోగుల సమస్యలపై ఇతరత్రా విషయాలపై తీర్మానాలు చేసి, అనంతరం ఇటీవలే సాదరణ బదిలీల్లో ఇతర జిల్లాలకు బదిలీపై వెళ్లినందున ఖాళీలు ఏర్పడ్డ అధ్యక్ష కార్యదర్శులు ఇతరత్రా పదవులకు గాను, యూనిట్ నూతన అధ్యక్షులుగా కుంట శశికాంత్ రెడ్డి (వ్యవసాయ శాఖ), యూనిట్ కార్యదర్శిగా న్యాలకంటి విశాల్ (ట్రెజరీ శాఖ), సహాధ్యక్షులుగా లయన్ శేఖర్(మున్సిపల్ శాఖ), కోశాధికారిగా కస్తూరి శ్రీనివాస్(నీటిపారుదల శాఖ) కో ఆప్షన్ పద్ధతిన ఎన్నుకున్నారు. ఈసందర్భంగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షుల నాశెట్టి సుమన్ కుమార్ మాట్లాడుతూ..నూతన అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు సంఘటితంగా ఉద్యోగుల సమస్యలపై పోరాడి, హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేయాలని కోరారు. సమావేశంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, సహాధ్యక్షులు చిట్టి నారాయణ రెడ్డి, కేంద్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, టీఎన్జీవో ఆర్మూర్ యూనిట్ పూర్వాధ్యక్ష, కార్యదర్శులు షికారి రాజు, గోవర్ధన్ స్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు, ఆర్మూర్ యూనిట్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

పేదల వైద్యానికి భరోసా సీఎంఆర్ఎఫ్



సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న పలువురు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

ముఖ్యమంత్రి సహాయనిధితో పేద వైద్యానికి ఎంతో భరోసా లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి అన్నారు. సోమవారం మండలంలోని ఉప్లూర్, కమ్మర్ పల్లి గ్రామాల్లో 10 మంది లబ్ధిదారులకు తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు చేసిన ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకున్న పలువురు లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ కృషితో ప్రభుత్వ ఆర్థిక సహాయం చెక్కులను మంజూరు చేసిందన్నారు. ఉప్లూర్ లో పూజారి అరుణకు రూ.18వేలు, చిన్నబోయిన గంగుకు కు రూ.25వేల 5వందలు, జక్కుల సరితకు రూ.21వేలు, సాదుల్లా గంగాధర్ కు రూ.38వేలు, కమ్మర్ పల్లిలో ఊట్నూరి స్రవంతికి 20వేలు, సంగెం హనుమవ్వ కు రూ.19వేల 5వందలు, బద్దం సౌజన్యకు రూ.28వేలు, జరుపుల గంగుబాయికి రూ. 22వేల 5వందలు, కలాలి బాలకిషన్ కు రూ.44వేలు, లాడే ప్రేమ్ చంద్ కు రూ.28వేలు ఆర్థిక సహాయం చెక్కులను ప్రభుత్వం మంజూరు చేసింది. ఆర్థిక సహాయం చెక్కులను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి కాంగ్రెస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో ఉప్లూర్ లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ముల రవీందర్, రైతు విభాగం మండల అధ్యక్షులు బోనగిరి భాస్కర్, అవారి సత్యనారాయణ, మారుపాక నరేష్, బైండ్ల శ్రీనివాస్, అవారి శ్రీనివాస్, పత్రి రవి, కమ్మర్ పల్లి లో నాయకులు నిమ్మ రాజేంద్రప్రసాద్, నూకల బుచ్చి మల్లయ్య, నల్ల గణేష్ గుప్తా, సాయికుమార్, దూలూరు కిషన్ గౌడ్, పాలేపు చిన్న గంగారం, వేములవాడ జగదీష్, సింగిరెడ్డి శేఖర్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా

- సునీల్ రెడ్డి

నవతెలంగాణ-ముప్కాల్



మాట్లాడుతున్న సునీల్‌రెడ్డి

ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని రెంజర్ల గ్రామంలో బాల్కొండ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి పర్యటించారు. గ్రామంలో చేపట్టిన డ్రైనేజీలు, సీసీ రోడ్ల నిర్మాణ పనులను పర్యవేక్షించారు. గ్రామంలోని సమస్యలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను తొందరగా పరిష్కరించేలా కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మగ్గిడి ముత్యం రెడ్డి, డీసీసీ డెలిగేట్ ఉపాధ్యక్షుడు గడ్డం చిన్నారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఓ రోజు

- నేడు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

నవతెలంగాణ-ఆర్మూర్



పట్టణంలోని బధిర పాఠశాల విద్యార్థుల ప్రదర్శన



ఆటల పోటీలలో పాల్గొన్న విద్యార్థులు

రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 ప్రకారం జాతి, మత, కుల, లింగ, ప్రాంత వివక్షలను నిషేధించినప్పటికీ వ్యక్తుల శారీరక వైకల్యం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించలేరు. అంగవైకల్య అంశాలను హక్కుల కోణంలో కాకుండా సంక్షేమం సహాయం అందించే కోణంలో పరిశీలిస్తున్నారు. విద్య, ఉద్యోగాలు, సామాజిక రాజకీయ రంగాల్లో వికలాంగులకు ఎదురవుతున్న వివక్షతను నివారించే లక్ష్యంతో 1992 నుండి డిసెంబర్ మూడున అంతర్జాతీయ వికలాంగుల సంక్షేమ దినోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నవ తెలంగాణ కథనం...

1981 సంవత్సరాన్ని అంతర్జాతీయ దివ్యాంగుల సంవత్సరంగా..

1976 సంవత్సరంలో ఐక్యరాజ్యసమితి సమావేశమై 1981 సంవత్సరాన్ని అంతర్జాతీయ దివ్యాంగుల సంవత్సరంగా ప్రకటించింది. అప్పటి నుంచి మార్చి నెల మూడవ ఆదివారం దివ్యాంగుల దినోత్సవాలు చేసుకునేవారు. అయితే 1992లో ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో ప్రతి సంవత్సరం డిసెంబర్ మూడవ తేదీని అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంగా ప్రకటించింది. ప్రతి ఏడాది ఐక్యరాజ్యసమితి ఒక నినాదాన్ని అందిస్తుంది. ఈ నినాదాన్ని అన్ని దేశాల ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, సభ్య సమాజం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంతో పాటు దివ్యాంగుల హక్కులు అవసరాలు అభివద్ధికి సంబంధించి విస్తృత ప్రచారానికి కృషి చేస్తున్నాయి.

ఐక్యరాజ్యసమితి దివ్యాంగుల హక్కుల ఒప్పంద తేదీ 2008 మే నుంచి ప్రపంచవ్యాప్తంగా అమలులోకి వచ్చింది. ఈ ఒప్పందంపై అభివద్ధి చెందిన దేశాల కంటే చాలా ముందుగా మన ప్రభుత్వం ఆమోదించి రాష్ట్రపతి ద్వారా ప్రకటన చేసింది. ఇప్పటివరకు మొత్తం 175 దేశాలు ఈ ఒప్పందాన్ని అమలుకు అంగీకరించాయి.

మన దేశంలో దివ్యాంగుల చట్టం....

దివ్యాంగుల చట్టం 1995 ప్రకారం ఏడు రకాల వైకల్యాలు ఉండేవి. ఈ చట్టంలో మార్పులు చేర్పులు చేసిన కేంద్ర ప్రభుత్వం 20 పదాలలో నూతన దివ్యాంగుల చట్టానికి ఆమోదం తెలిపింది. ఈ నూతన చట్టంలో అదనంగా 14 రకాల వైకల్యాలను చేర్చింది. అయితే ఈ చట్టం అమలుకు సెక్షన్ 100 ప్రకారం కేంద్రానికి, సెక్షన్ 101 ప్రకారం రాష్ట్రానికి సంబంధిత అంశాల్లో తగిన అధికారాలు కల్పించింది. చట్టంలో మొత్తం 17 అధ్యాయాలు, 102 విభాగాలు ఒక అనుబంధ ప్రణాళిక ఉన్నాయి. దివ్యాంగులు సాధికరత, ఆత్మగౌరవ, సొంత నిర్ణయం, స్వేచ్ఛ, వ్యక్తిగత స్వతంత్రత, వివక్ష లేకుండా, సమాజంలో పరిపూర్ణంగా పాల్గొని అవకాశాలు, అడ్డంకులు లేని అనుకూలత వాతావరణం మొదలగునవి కల్పించింది. చట్టం ప్రకారం దివ్యాంగుల హక్కుల అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుబంధ శాఖలు సంస్థలు, ప్రభుత్వ సహాయం పొందుతున్న సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు కంపెనీ తదితర విభాగాలు బాధ్యులుగా తగిన చర్యలు చేపట్టాలి. చట్టంలోని 2016 సెక్షన్ 37 ఏబిసి ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని మంత్రిత్వ శాఖల నుంచి బీదరిక నిర్మూలన, అభివద్ధి పథకాల్లో వ్యవసాయ భూమి, ఇల్లు కేటాయింపుల్లో ఐదు శాతం రిజర్వేషన్ మహిళ దివ్యాంగులకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ తగిన బడ్జెట్ కేటాయించాలని చట్టం చెప్తోంది. అధ్యయనం రెండు సెక్షన్ 67 ప్రకారం ఎటువంటి వేధింపులు, హింస, కించపరచ డం, దోపిడీ వంటి అమానుష క్రియలకు పాల్పడకుండా ప్రభుత్వాలు తగిన చర్యలు, పథకాలు అవగాహన కార్యక్రమాలు ఆదేశాలు చేపట్టి దివ్యాంగులను రక్షించి ఉచిత న్యాయ సహాయం అందించాలని చట్టం పేర్కొంటుంది.

ఉమ్మడి జిల్లాల్లోనూ విస్తత సేవలో సర్వ శిక్ష అభియాన్...

ప్రత్యేక అవసరాలు గల పిల్లలు వికలాంగులకు అందిస్తున్న సేవలను మరింత విస్తత పరుస్తుండడంతో జిల్లాలోని భవిత కార్యాలయాలు తోడ్పడుతున్నాయి. సర్వ శిక్ష అభియాన్ ఎస్ఎస్ఎ ఆధ్వర్యంలో భవిత ప్రత్యేక అవసరాలు గల పిల్లల వనరుల కేంద్రంలో రిసోర్స్ టీచర్స్ పిల్లలకు శిక్షణ ఇస్తున్నారు. జిల్లా కేంద్రంలోని స్నేహ సొసైటీ తరపున దివ్యాంగులకు అన్ని విధాలుగా సేవలు అందిస్తున్నారు.

అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలి..

నూతన దివ్యాంగుల చట్టం మీద చాలామంది దివ్యాంగులకు అవగాహన లేదని పలువురు విద్యావేత్తలు నవ తెలంగాణకు తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలి. ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు, రిజర్వేషన్లు ఇతర విషయాలు తెలియడం లేదని ప్రభుత్వపరంగా అవగాహన కార్యక్రమాలు చేపడితే బాగుంటుందని తెలిపారు.

పట్టణంలోని బధిర పాఠశాలలో...

పట్టణంలోని టీచర్స్ కాలనీలోగల చెవిటి, మూగ బధిర పాఠశాల యందు విద్యార్థిని విద్యార్థులు చదువుతూ ఆటపాటల్లో ముందుంటున్నారు. కొన్ని సంవత్సరాల క్రితం ఝార్ఖండ్ రాష్ట్రంలోని టాటా నగర్‌లో జరిగిన వాలీబాల్ పోటీలలో తెలంగాణ తరపున పాల్గొని బహుమతులు గెలుపొందారు. రాంచి పట్టణంలో జరిగిన వాలీబాల్, రన్నింగ్, షార్ట్‌పుట్, జావిల్లింగ్ త్రో పోటీల్లో 8, 9, 10 తరగతులకు చెందిన 25 మంది విద్యార్థులు పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచారు. జిల్లా కేంద్రంలో జరిగిన దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమాల్లో, సైన్స్ దినోత్సవ కార్యక్రమాల్లో ప్రశంసా పత్రాలు అందుకున్నారని ప్రిన్సిపల్ శాంతమూర్తి, మేనేజర్ సువర్ణ కిరీటి తెలిపారు.

పిల్లలకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి



అంగన్‌వాడీ కేంద్రంలో గుడ్లను పరిశీలిస్తున్న ఆరోగ్య విస్తరణ అధికారి

అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు మెనూ ప్రకారం పౌష్టికరమైన ఆహారం అందించాలని ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్ ఆదేశించారు. సోమవారం ఇందల్‌వాయి ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలోని తిర్మన్‌పల్లి అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా అధికారుల ఆదేశానుసారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నపిల్లలకు అందిస్తున్న పౌష్టిక ఆహారం తనిఖీ చేశారు. పిల్లలకు మెనూ ప్రకారం పౌష్టికరమైన ఆహారం అందించాలని అంగన్వాడీ టీచర్ అసిఫాకు ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రంలో పంపిణీ చేస్తున్న కోడిగుడ్లను, పాలను పప్పులు, కూరగాయలు, బియ్యం పరిశీలించారు. వంట చేసేటప్పుడు పరిశుభ్రమైన పాత్రలు, పరిశుభ్రమైన నీటిని వాడాలని ఆయాకు సూచించారు. చేతులు శుభ్రంగా కడుక్కొని పిల్లలకు వడ్డించాలని తెలిపారు. ఆహార పదార్థాలపై ఈగలు వాడకుండా మూతలు ఉంచాలని సూచించారు. కుళ్లిన కూరగాయలు పారవేయాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రం చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, చెట్లు, చెదలు పెరగకుండా చూడాలని తెలిపారు.

ఆర్థిక సహాయం అందజేత



ఆర్థిక సాయం అందజేస్తున్న మార్క్‌ఫెడ్ చైర్మన్

నవతెలంగాణ-ఆర్మూర్

ఇటీవల మరణించిన పట్టణానికి చెందిన చౌల అశోక్ కుటుంబాన్ని రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. 10వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. డ్రెస్ వరల్డ్ మురళి రూ5వేలలు ఆర్థిక సాయం అందజేశారు. సాత్ పుతే శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

గెస్ట్ ఫ్యాకల్టీకి దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-మోర్తాడ్

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో గెస్ట్ ఫ్యాకల్టీ నర్సింగ్ టీచర్ కోసం ఆసక్తిగలవారు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రత్యేక అధికారి సప్న సోమవారం తెలిపారు. రాబోయే నాలుగు నెలలు పాఠశాలలో బోధించేందుకు పోస్టు ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు. బీఎస్సీ నర్సింగ్ పూర్తిచేసిన మహిళా అభ్యర్థులు ఈ నెల ఐదో తేదీలోగా కస్తూరిబా పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

పిల్లల ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు తప్పనిసరి



వంట సరుకులను పరిశీలిస్తున్న పలువురు

నవతెలంగాణ-భీంగల్ రూరల్

భీంగల్ పట్టణంలో గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సందర్శించారు. పాఠశాల ప్రిన్సిపల్‌ను పిల్లలకు రోజువారీగా అందించే మెనూ గురించి అడిగి తెలుసుకున్నారు. పరిశుభ్రమైన కూరగాయలు పప్పులతో ఆహారం అందించాలని సూచించారు. పాఠశాల ఆవరణ, వంట పాత్రలను పరిశుభ్రంగా ఉంచాలని, శుభ్రత విషయంలో నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తప్పవని సిబ్బందికి తెలిపారు. పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం రుచికరంగా వండుతున్నారని పిల్లలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నర్సయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షుడు అనంతరావు, డీసీసీ డెలిగేట్ కుంట రమేష్, బీసీ సెల్ అధ్యక్షుడు కోరాడిరాజు, యూత్ కార్యదర్శి వాక మహేష్, మల్లెల లక్ష్మణ్, నల్మూరి శీను, నవీన్ మొదలగు నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ వచ్చిన సమస్యలు తీరలే

- బిజెపి నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్

తెలంగాణ ఏర్పడి 11 సంవత్సరాలు అవుతున్న ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు సమస్యలు ఉన్నాయని బిజెపి నాయకులు ధ్వజమెత్తారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో చార్జీ సీట్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధులు జెస్సు అనిల్ కుమార్, కలిగోట గంగాధర్ మాట్లాడుతూ.. నిధులు-నీళ్లు-నియామకాల పేరు మీదట తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ ఎక్కడి గొంగళి అక్కడే అనే చందంగా సమస్యలు తెలంగాణ రాష్ట్రంలో తిష్ట వేసి కూర్చున్నాయన్నారు. గత ప్రభుత్వంలో ఉన్న కేసీఆర్ ఈ తెలంగాణ రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి అయినప్పుడు తెలంగాణ అభివద్ధి చెందుతుందని, సకల జనుల సమస్యలు పరిష్కారమవుతాయని భావించారన్నారు. కానీ నియంత పోకడ కారణంగా ప్రజలు బీఆర్ఎస్‌ను బొందపెట్టి మార్పు కోసం కాంగ్రెస్ ను ఎన్నుకొని రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేస్తే విధానాలు యధావిధిగా ఉన్నాయని అన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలను రద్దుచేసి కొత్త పథకాలను ప్రకటించడం ప్రజలను మోసం చేయడం కాదా? ప్రశ్నించారు. 420 హామీలతో అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం హామీలు నెరవేర్చకపోవడం తెలంగాణ ప్రజలకు వెన్నుపోటు పొడవడం కాదా అని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీలు 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పినా అమలుకు నోచుకోలేదని అన్నారు. ఈ రాష్ట్రానికి కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం 46 వేల కోట్ల రూపాయలు అప్పు చేశారని, బీసీలకు ఇస్తామన్నటువంటి 20వేల కోట్లు ఏమయ్యాయని? పదిరకాల పంటలకు బోనస్ ఏమైందని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం పేరిట దోపిడీ చేస్తే ఇప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం మూసి అభివద్ధి పేరిట దోపిడీ చేస్తోందని దుయ్యబట్టారు. ఈ ప్రభుత్వం అన్ని రంగాల్లో పూర్తిగా విఫలమైందని అన్నారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఇచ్చిన హామీలే కాదు ఇవ్వని హామీలను సైతం నెరవేరుస్తుందని, రాబోయే కాలంలో జరిగే మున్సిపాలిటీ ఎన్నికల్లో ఈ కాంగ్రెస్ నాయకులకు తగిన గుణపాఠం చెప్పి మున్సిపాలిటీలో జెండా ఎగురవేసే విధంగా ప్రజలు సమాయత్తం కావాలని తెలిపారు. కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శులు పోల్కం వేణు, పులి యుగంధర్, ఉపాధ్యక్షులు మీసాల రాజేశ్వర్, దొండి ప్రకాష్, బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి ఉదయ్ గౌడ్, ఓబీసీ మోర్చా పట్టణ కార్యదర్శి రెడ్డబోయిన దక్షిణామూర్తి , వివిధ మోర్చాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి : ఎంఈఓ

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

పరిశుభ్రమైన నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని మండల విద్యాధికారి శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలో గల విద్య వనరుల కేంద్రంలో పాఠశాల మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులకు సూచనలు, సలహాల ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, వంట ప్రాతల నిర్వహణ, వంట గది శుభ్రత, వంటలో ఉపయోగించే ఆహార పదార్థాలు నిల్వ ఉంచే పద్ధతులు తద్వారా పరిశుభ్ర, నాణ్యమైన భోజనం గురించి తెలిపారు. విద్యార్థులకు రుచిగా శుచిగా ఉండే విధంగా వారికి శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సురేందర్ రెడ్డి, మురళి మండల సిబ్బంది. కాంప్లెక్స్ సిబ్బంది. పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఈఓ శ్రీనివాస్

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

నవతెలంగాణ-ఏర్గట్ల



పప్పును పరిశీలిస్తున్న డీఎల్పీఓ

మండలకేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను సోమవారం ఆర్మూర్ డీఎల్పీఓ శివ కృష్ణ సందర్శించారు. పాఠశాలలోని తరగతి గదులను, వంటగదిని, భోజనానికి ఉపయోగించే సరుకులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు మెనూ ప్రకారం, నాణ్యమైన భోజనాన్ని మాత్రమే అందించాలని, వారి ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థుల విషయంలో ఏమైనా ఘటనలు జరిగితే అందుబాటులో గల అధికారులకు వెంటనే సమాచారం అందించాలని పాఠశాల ఎస్ఓకు సూచించారు. ఇందులో భాగంగా ఎంపీఓ శివ చరణ్ , పంచాయితీ కార్యదర్శి జాకీర్, ఎస్ఓ సంధ్యారాణి, ఉపాధ్యాయినులు ఉన్నారు.

స్టడీ టూర్ కి వెళ్ళిన మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు



నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

కమ్మర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం సభ్యులు సోమవారం స్టడీ టూర్‌కి తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు వెళ్లారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలేపు నరసయ్య, వైస్ చైర్మన్ సుంకేట బుచ్చన్న, డైరెక్టర్‌లతో సహా తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ల పనితీరు, కార్యకలాపాలను అధ్యయనం చేయడానికి ప్రత్యేక వాహనంలో బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా చైర్మన్ పాలెపు నర్సయ్య మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అండగా నిలుస్తుందని అన్నారు. స్టడీ టూర్ కి వెళ్ళిన వారిలో డైరెక్టర్లు భూత్ పురం మహిపాల్, రొక్కం సంపత్, జైడి శ్రీనివాస్, బనావత్ రాములు, లక్మ రంజిత్, కిష్టి చిన్న బాబన్న, కొరిపెల్లి లింగారెడ్డి, తదితరులు ఉన్నారు.

కేజిబివిలో తాత్కాలిక పద్దతిన సోషల్ టీచర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి మండల కేంద్రంలోని తిర్మన్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కెజిబివి పాఠశాలలో సోషల్ సబ్జెక్ట్ బోదించుటకు టిచర్‌ను తాత్కాలిక పద్దతిన (గెస్ట్ ఫ్యాకల్టీ) నాలుగు నెలల కోసం అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పాఠశాల స్పెషల్ ఆఫీసర్ వర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. టిచర్ పోస్టు కోసం అర్హత ఎం.ఎస్.సి, బి.ఈడి, 2 ఏళ్ల భోధన అనుభవం కలిగివుండాలని నేల వారి వేతనం 18000 వేలు ఉంటుందని వర్షా సూచించారు. దరఖాస్తు చేసుకోవాడానికి గురువారం సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే స్వీకరించ బడుతుందని పేర్కొన్నారు. దరఖాస్తులను కెజిబివి ఇందల్ వాయి పాఠశాలలో స్వీకరించ బడుతుందని ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

సోయాను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

- ప్రజావాణిలో హున్స సోయారైతుల వినతి
- ప్రజావాణికి 80 ఫిర్యాదులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 80 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, సహాయ కలెక్టర్ (యూ.టీ) సంకేత్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, ఆర్డీఓ రాజేంద్రకుమార్, ఇంచార్జ్ డీపీఓ శ్రీనివాస్, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కాకతీయ విద్యార్థి మతిపై సమగ్ర విచారణ చేయాలి :పీడీఎస్‌యు

కాకతీయ హై స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న జశ్విన్ రెడ్డి మతిపై సమగ్ర విచారణ చేపట్టాలని పిడిఎస్‌యు. విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ.. కాకతీయ హై స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి జశ్విన్ రెడ్డి గతనెల 28న అస్వస్థతకు గురికాగా పాఠశాల సిబ్బంది ప్రధమ చికిత్స పేరుతో టాబ్లెట్స్ ఇచ్చారని తెలిసిందన్నారు. విషయం తెలుసుకొని విద్యార్థి తల్లిదండ్రులు మరుసటిరోజు స్కూలుకు రాగా జస్విన్ రెడ్డి పాఠశాల పైఅంతస్తు నుండి నడుచుకుంటూ వస్తున్న క్రమంలో కుప్పకూలి పోయాడని, ఆసుపత్రికి తరలించే లోపే చనిపోయాడని తెలిసిందన్నారు. ఆసుపత్రిలో చూయించి ఉంటే బతికేవాడని వారి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారన్నారు. ఇందులో పాఠశాల సిబ్బంది, యాజమాన్యం నిర్లక్ష్యం ఉన్నదని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారన్నారు. జస్విన్ రెడ్డి మతిపై సమగ్ర విచారణ జరిపించాలనీ, పాఠశాల సిబ్బంది, యాజమాన్యం నిర్లక్ష్యం ఉంటే కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు. విద్యార్థి కుటుంబానికి నష్టపరిహారంగా 50 లక్షలు యాజమాన్యం నుండి ఇప్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు నగర ఉపాధ్యక్షులు మహిపాల్, నాయకులు సజన్, శివకుమార్, రాజేష్, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

సోయా పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

సోయ పంటను ప్రభుత్వమే సొసైటీల ద్వారా కొనుగోలు చేసి హున్స రైతులను ఆదుకోవాలని ప్రజావాణి లో కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ

పంటను కోత కోసి అరపెట్టి సుమారు రెండు నెలలు అవుతుందని అన్నారు. సోయాబీన్ కు ఆకుల పసరు అంటిన కారణంగా సారంగాపూర్ గోడౌన్ లో సోయా లారీలను రిజెక్ట్ చేశారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేట్ మార్కెట్లో కొనుగోలుదారులు 4000 నుండి 4200 రూపాయల చొప్పున కొనుగోలు చేయడంతో రైతు క్వింటాలుకు 800 రూపాయల చొప్పున నష్టం వాటిల్లుతుందని అన్నారు. ప్రభుత్వం మార్క్‌ఫెడ్ సొసైటీల ద్వారా మద్దతు ధర రూ. 4892కు కొనుగోలు చేస్తున్న సందర్భంలో సొసైటీ ద్వారానే సోయా పంటను కొనుగోలు చేయాలని రైతులు కలెక్టర్‌ను కోరారు.

రెండో లక్షల పైబడి రుణమాఫీపై హామీ ఇవ్వాలి

రెండు లక్షల పైబడి ఉన్న రైతు రుణమాఫీ ప్రభుత్వం విధి విధానాలు వివరించి, తొందరగా రుణమాఫీ చేయాలని, దానికి ప్రభుత్వం హామీ ఇవ్వాలని సోమవారం కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. సాలూర మండలం లోని హున్స, మంధర్న, ఖాజాపూర్ గ్రామాల రైతులు గతంలో మేము ఎక్కువగా చెరుకు పంట సాగుచేశామన్నారు. పట్టాపాస్ పుస్తకాలపై బ్యాంక్‌లో చెరుకు పంటపై ఎకరాన రూ.70,000- 80,000 చొప్పున క్రాప్ లోన్ తీసుకొన్నందున ప్రతి 2-3 ఎకరాల రైతుకు రూ. 2లక్షల పైబడి క్రాప్ లోన్ తీసుకున్నారన్నారు. దీంతో చాల మంది రైతులకు ప్రభుత్వం ప్రకటించిన 2 లక్షల రుణమాఫీ జరగలేదని అన్నారు. బ్యాంకులో క్రాప్ లోన్‌పై వడ్డీ భారం పెరిగిపోయి, రెన్యువల్ చేసుకోవడానికి వీలులేకుండా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణా ప్రభుత్వం 2 లక్షలకు పైబడి ఉన్న రైతులకు కూడా రూ. 2 లక్షల వరకు వరకు రుణమాఫీ చేస్తామన్న మాటకు కట్టుబడి రుణమాఫీ షెడ్యూల్ ను విడుదల చేయాలని రైతులు కోరారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్, అధికారులు

ఇంటిని అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్నరు

మా ఇంటిని అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్నారని కొండాపురం అశోక్ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. తమ తాత కొండాపురం ఆశన్న నుండి వస్తున్న ఆస్తిని ఇంటి నెంబర్ 2-1/ఎ చిన్నాన్న కొండాపురం ముత్యం అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఫిర్యాదు చేశారు, దీనిపైన అధికారులు తగిన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరారు.

ప్రభుత్వ భూమిని కాపాడుతున్నందుకు కక్ష

ప్రభుత్వ భూమిని కాపాడుతున్నందుకు తనపై కబ్జాదారులు కక్ష కట్టారని బెదిరింపులకు పాల్పడుతున్నారని సామాజిక కార్యకర్త చిలుక శ్రీనివాస్ అన్నారు. బోర్గం పాఠశాల క్రీడాస్థలాన్ని కాపాడాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోపాల్ మండలం లోని బోర్గాం(పి) గ్రామం లో గల సర్వే నెంబర్ 586 లో 2:38 ఎకరాల శిఖం భూమి ఉందని తెలిపారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, భూ-బకాసురులు, వారి అనుచరులు నాయకుల అండదండలతో ప్రభుత్వ శిఖం భూములను కబ్జా చేస్తున్నారని అన్నారు. వారి పైన చట్టరిత్య చర్యలు తీసుకోవాలని కోరారు. ఇతరుల ద్వారా ఫోన్లో చేసి బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. తనకు రక్షణ కల్పించాలని కోరారు.

కేజీబీవీలో వంటమనిషికి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్ వాయి మండల కేంద్రంలోని తిర్మన్ పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కెజిబివి. పాఠశాల లో ప్రధాన (హెడ్ కుక్) వంటమనిషి పోస్ట్ కోరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్న మని కెజిబివి పాఠశాల స్పెషల్ ఆఫీసర్ వర్షా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం సాయంత్రం 5గంటల వరకు దరాఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రధాన వెంట మనిషికి నెల వేతనం 9,750 రూపాయలు ఉంటుందని, ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు వరకు చదివి ఉండాలని, వయస్సు 30 ఏళ్ల కు పైబడి ఉండాలని పేర్కొన్నారు.

బంగారు తెలంగాణ పేరుతో దోపిడీ

- ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ-నవీపేట్

గత ప్రభుత్వంలో బంగారు తెలంగాణ పేరుతో తమ స్వార్ధ ప్రయోజనాల కోసం దోపిడీలకు పాల్పడ్డారని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. మండలంలోని సిరన్ పల్లి, అబ్బాపూర్ తాండ గ్రామాల్లో

అప్రోచ్ రోడ్ల పనులను సోమవారం ప్రారంభించారు. అనంతరం మోకన్ పల్లి కేజీబీవీ పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం భవన మరమ్మత్తుల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వం తమ స్వార్ధ ప్రయోజనాల కోసం ఎక్కడ పనులు అక్కడే వదిలేశారని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం దష్ట్యా పనులను ప్రారంభించిందని అన్నారు. రైతులకు రుణమాఫీతో పాటు 500 బోనస్ ఇచ్చామని తెలిపారు. పాఠశాలల్లో సౌకర్యాల కల్పనతో పాటు పౌష్టికరమైన ఆహారం అందించాలని ఉద్దేశంతో సుమారు 40 శాతం అధికంగా మెనూ రేటును పెంచామని అన్నారు. పనులను నాణ్యత ప్రమాణాలతో చేయాలని కాంట్రాక్టర్లకు ఆదేశించారు. చెరువు నీళ్ల వెళ్లేందుకు కల్వర్టు నిర్మించాలని అబ్బాపూర్ తాండ వాసులు కోరగా ఇరిగేషన్ అధికారులను ఎస్టిమేషన్ వేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హంధాన్, మాజీ ఎంపీపీ రాజేందర్ కుమార్ గౌడ్, కిరణ్, నవీన్ రాజ్, పీర్ సింగ్, బాబు, ఈశ్వర్ రెడ్డి, బాదావత్ రవి, శంకర్ నాయక్, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



సీఎంఆర్ఎప్ చెక్కు అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-బాల్కొండ

మండలంలోని కిసాన్‌నగర్‌లో సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన నాలుగు చెక్కులను లబ్ధిదారులకు కాంగ్రెస్ నాయకులు సోమవారం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ కుమార్ ప్రత్యేక చొరవతో చెక్కులు మంజూరు చేయించినందుకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు గంగాధర్, కాంగ్రెస్ నాయకులు చాట్ల నరేష్, చైని నగేష్, రాజలింగం, మస్రత్, హనుమంతు, పురుషోత్తం, భూపీ, భూమన్న పాల్గొన్నారు.

జెడ్పి ఇన్‌ఛార్జి సీఈఓగా సాయగౌడ్



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

జిల్లా ప్రజా పరిషత్ సిఇఓగా విధులు నిర్వహిస్తున్న బి. ఉష సెలవులపై వెళ్లారు. దీంతో డిఆర్‌డిఓ సాయగౌడ్ ఇంచార్జ్ సీఈవోగా సోమవారం బాధ్యతలు స్వీకరించారు.

పెర్కిట్‌లో పేకాటరాయుళ్ల అరెస్టు

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ లో పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు ఏడుగురిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ సత్యనారాయణ గౌడ్ సోమవారం తెలిపారు. వీరి వద్ద నుండి 47,700 నగదు, ఆరు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

డబుల్ బెడ్ రూములు పంపిణీ చేయాలి



నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూర్ పట్టణ కేంద్రంలో డబుల్ బెడ్ రూము ఇండ్లు పంపిణీ చేయాలని బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు, ఆర్‌టిఐ జిల్లా ప్రతినిధి సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణ కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అర్హులైన వారికి పంపిణీ చేయకపోవడం కారణంగా శిథిలావస్థకు చేరుతున్నాయని, అధికారులు స్పందించి వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

- చికిత్స పొందుతూ ఒకరు మృతి

నవతెలంగాణ-ఆర్మూర్

63వ నంబరు జాతీయ రహదారి చేపూర్ గ్రామ సాయిబాబా అలయ సమీపంలో ట్రాక్టర్ పై ఆగి ఉన్న హార్వెస్టర్‌ను వెనుక నుంచి లారీ ఢీకొన్న సంఘటన ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. కరీంనగర్ నుంచి అతివేగంగా వస్తున్న లారీ ట్రాక్టర్ హార్వెస్టర్‌ను ఢీకొనగా హార్వెస్టర్ యజమాని గంగారాం, డ్రైవర్లు జిత్తు బాసర్, విశాల్, లారీ డ్రైవర్ ఫిరోజ్‌కు తీవ్ర గాయాలు కాగా పట్టణ ఆస్పత్రి నుంచి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. హార్వెస్టర్ యజమాని గంగారం(50) జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. సంఘటన స్థలానికి స్టేషన్ హౌస్ ఆఫీసర్ సత్యనారాయణ గౌడ్ పరిశీలించి కేసు నమోదు చేశారు.

రిజర్వేషన్లు రూపుమాపాలనే పార్టీలకు బుద్ధి చెప్తాం

- ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి

నవతెలంగాణ-కంఠేశ్వర్

భవిష్యత్తులో రిజర్వేషన్లు రూపుమాపాలనే పార్టీలకు బుద్ధి చెప్తామని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ గైని గంగారాం అన్నారు. సోమవారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు సక్కి విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సిద్ధం రాజేందర్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిసెంబర్ 1న సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్‌లో నిర్వహించిన మాల సింహ గర్జన విజయవంతం అయినందుకు సహకరించి మాల సోదర సోదరీమణులకు, కృతజ్ఞతలు తెలిపారు. సింహ గర్జనకు బస్సులు ఏర్పాటు చేసిన స్కూల్ యాజమాన్యాలకు, ఎమ్మెల్యేలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు ఆర్టికల్ 341 వ్యతిరేకమని నిరసిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం కోర్టు ద్వారా మాల మాదిగలను విడదీసి రిజర్వేషన్లను రద్దు చేయాలని చేసే కుట్రను మేము ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కో కన్వీనర్లు నీరడి లక్ష్మణ్, కేశ్ పల్లి రవి, భీం రావ్ గైక్వాడ్ కోర్టు లక్ష్మణ్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు సక్కి విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సిద్ధం రాజేందర్, జిల్లా ఉపాధ్యక్షులు సక్కీ ప్రభంజన్, నగర అధ్యక్షులు సక్కి చంద్రశేఖర్, సుంకరిమోహన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు నిజామాబాద్‌కు మాజీ పార్లమెంట్ సభ్యులు వేణుగోపాల చారి రాక

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నగర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించే ప్రజా పాలన వారోత్సవాల సందర్భంగా మాజీ పార్లమెంట్ సభ్యులు వేణుగోపాల చారి వస్తున్నట్లు నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు, నుడా చైర్మన్ కేశవేణు సోమవారం ప్రకటనలో తెలిపారు. చంద్రశేఖర్ కాలనీలో నిర్వహించే విజయోత్సవ సభకు హాజరవుతారని, సాయంత్రం కు గౌతమ్ నగర్లో విజయోత్సవ సభ పాల్గొంటారని తెలిపారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

నకిలీ పట్టా పత్రాలపై విచారణేది?

పోలీసులకు ఫిర్యాదు చేసి సంవత్సరం కావస్తున్నా చర్యలు కరువు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రభుత్వానికి సంబంధించిన పత్రాలు, స్టాంపులు ఏదైనా తయారు చేయించడానికి ప్రభుత్వ ఉద్యోగి అయిఉండాలి. కానీ అలాకాకుండా ఇక్కడ ఓ మీసేవకు సంబంధించిన వ్యక్తే ఇతరులతో కలిసి ఓ ముఠాగా ఏర్పడి నకిలీ పత్రాలు సృష్టించి, స్టాంపులు, ఫోర్జరీ సంతకాలు చేస్తున్నారు. ఈ తతంగమంతా గుట్టు చప్పుడు కాకుండా జరిగిపోయింది. బాధితులు వాస్తవాన్ని అలస్యంగా గుర్తించారు. పోలీసులకు ఫిర్యాదుచేసి సంవత్సరం కావస్తున్నా ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని ఆందోళన చెందుతున్నారు.

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని దుబ్బా ప్రాంతానికి చెందిన కొందరు నాయకులు ఓ మీ సేవ కేంద్రానికి చెందిన వ్యక్తితో కలిసి ముఠగా ఏర్పడ్డారు. రెవెన్యూ శాఖ, మున్సిపల్ శాఖ ఇవన్నీ తెలియని వారిని గుర్తించి బుట్టలో వేసుకుంటారు. మీ పనిని పూర్తి చేస్తేందుకు కొన్ని డబ్బులు అవుతాయని లక్షల్లో వసూలుచేస్తున్నారు. వారికి నకిలీ ధ్రువపత్రాలను తయారు చేసి వాటిపైన రెవెన్యూ శాఖకు సంబంధించిన స్టాంపులను సైతం వేసి అధికారుల సంతకాలు వారే స్వయంగా చేస్తున్నారు.

ఈ విషయమై 2023 జనవరి 18న మూడో టౌన్‌లో పోలీస్ స్టేషన్లో పెంట భారతి ఫిర్యాదుదారులుతో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై ఇప్పటివరకు పోలీసులు ఏమాత్రం ముందుకు తీసుకెళ్లలేదని బాధితులు ఆరోపిస్తున్నారు. వారిపైన ఎటువంటి చర్యలు తీసుకోక పోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారని వాపోతున్నారు.



నకిలీ పట్టాపత్రం

ఇప్పటికైనా వారిపై కఠిన చర్యలు తీసుకుని చట్ట ప్రకారం శిక్షించాలని కోరుతున్నారు. ఈ కేసులో నకిలీ ధ్రువపత్రాలు, స్టాంపులు, ఫోర్జరి సంతకాలు చేసిన వారిలో సితారి క్షవీన్ (అలియాస్ రాజు), పంచరెడ్డి శ్రావణ్‌పై కేసు నమోదు అయిన ఇప్పటివరకు పోలీస్‌లు ఎటువంటి చర్యలు తీసుకోలేదని బాధితులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరుతున్నారు.

దర్యాప్తు ప్రారంభిస్తున్నాం..

మూడో పోలీస్ స్టేషన్ ఎస్ఐ మహేష్

గతంలో జరిగిన నకిలీ పత్రాలకు సంబంధించిన కేసుపైన దర్యాప్తు ప్రారంభిస్తున్నాం. గతంలో వచ్చిన ఫిర్యాదుల పర్యవేక్షణ పనిలోనే ఉన్నాం. పై అధికారుల సూచనల మేరకు ముందుకు వెళ్తున్నాం. తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని అంబేద్కర్‌నగర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఎంపీడీవో వెంకటేష్ యాదవ్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్నారులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులకు సూచించారు. ఆయన వెంట సూపరింటెండెంట్ హెచ్.శ్రీనివాస్, ఉపాధ్యాయురాలు హేమలత, మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులు, పాల్గొన్నారు.

సామాజిక న్యాయాన్ని కోరుకోలేనివారు

అంబేద్కర్ వారసులు ఎలా అవుతారు

- ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆర్.నాంపల్లి

నవతెలంగాణ-కంఠేశ్వర్

సామాజిక న్యాయాన్ని కోరుకోలేనివారు అంబేద్కర్ వారసులు ఎలా అవుతారని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆర్.నాంపల్లి ప్రశ్నించారు. సోమవారం నగరంలోని ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో ఆర్టికల్ 341లో ఉప వర్గీకరణ చేయరాదని ఎక్కడా లేదని సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పిందన్నారు. ఆర్టికల్ 341 ఎస్సీ జాబితాలో ఉన్న వారిని తొలగించాలన్న లేదా కొత్తవారిని చేర్చుకోవాలన్న 341 ఉపయోగపడుతుందని సుప్రీంకోర్టు తెలిపింది. కానీ సోదరులు 341 ఆర్టికల్‌కు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందని అందరం కలిసి సమన్యాయం కోసం పోరాడుదామని తెలిపారు. మందకృష్ణ మాదిగ బీసీలలో ఏబిసిడి ఉన్నట్లుగానే షెడ్యూల్డ్ కులాల్లో కూడా వారి జనాభా ప్రాతిపదికన ఏబిసిడి కావాలని ఉద్యమం చేసి 2000 సంవత్సరంలో సాధించడం జరిగింది. కానీ కొంతమంది స్వార్ధపరులు సుప్రీంకోర్టుకు వెళ్లి 2004 నవంబర్ 5న రద్దు చేపియ్యడం జరిగింది. ఆరోజు మేము అంబేద్కర్ వారసులం అనే వాళ్లు సుప్రీంకోర్టు తీర్పును గౌరవించాలని అనేక వేదికలపై చెప్పారు. కర్ణాటక రాష్ట్రంలోని క్యాబినెట్లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఖర్గే కూతురు తీర్మానానికి అనుకూలంగా సంతకం చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో వర్గీకరణ చేస్తామని తెలిపారన్నారు. ఖర్గే, రాహుల్ గాంధీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని చెప్పారన్నారు. సమావేశంలో సల్లూరి శ్రీనివాస్, పోశెట్టి, గణేష్, రవి, సాయిలు, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా పోటీలు



నవతెలంగాణ-గాంధారి

మండలంలోని పెట్‌సంఘం గ్రామంలో గల ఉన్నత పాఠశాలలో ప్రజాపాలన వారోత్సవాల్లో మూడవ రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించినట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రాథోడ్ తెలిపారు. బాల బాలికలకూ వేరు వేరుగా వాలీబాల్ పోటీలు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎళ్లవేళలా పిల్లలకు అండగా ఉంటాం

- డాక్టర్ ప్రతిభ, డాక్టర్ మోతిలాల్ జాదవ్
- మానవతా సదన్ పిల్లలకు బ్లాంకెట్స్ పంపిణీ



నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఎళ్లవేళలా పిల్లలకు అండగా ఉంటామని డాక్టర్ ప్రతిభ, డాక్టర్ మోతిలాల్ జాదవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఘన్పూర్‌లో మానవతా సదన్‌లో ఉన్న పిల్లలకు బ్లాంకెట్స్‌లను పంపిణీ చేశారు. అనంతరం సదన్‌లో ఉన్న పిల్లలతో మాట్లాడుతూ.. ఉన్నత విద్యకోసం మావంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఎళ్ళవేళలా పిల్లలకు తోడుగా అండగా ఉంటామని, మెడికల్ విషయంలో కానీ ఉన్నత చదువుల కోసం ఫీజుల విషయంలో కానీ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. పిల్లలకు అందిస్తున్న భోజన వివరాలను, మెనూ, ఆహారాన్ని పరిశీలించారు. మంచి న్యూట్రిషన్ ఫుడ్ అందిస్తున్నారని, ఇంత మంచి కార్యక్రమం ప్రభుత్వం ద్వారా నడుపున్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు, జిల్లా విద్యాధికారి అశోక్‌లకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కేర్ టెకర్ అందే రమేష్, అకౌంటెంట్ సంధ్య రాణి, మంజుల, సంధ్య, గంగమాణి, కొచ్ అజయ్, పాల్గొన్నారు.

మున్సిపల్ వాహనంలో మంటలు.. భయాందోళనలో స్థానికులు

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డులో సోమవారం రాత్రి మున్సిపల్ వాహనం చెత్త సేకరణ బండిలో హఠాత్తుగా మంటలు వ్యాపించడంతో స్థానికులు ఆందోళన చెందారు. దోమల నివారణకు డీజిల్, పెట్రోల్ పోసి పిచికారి చేస్తారు. దీంతో ఓవర్ లోడ్ కావడంతో ఒకటేసారి బ్లాస్ట్ అయింది. దీంతో డ్రైవర్, మునిసిపల్ సిబ్బంది పరుగులు తీశారు .ఎవరికీ ఎటువంటి ప్రాణహాని జరగలేదు.